ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts
సంపుటి - 01 సంచిక -351 పేజీలు - 08 వెల - 06/- గురువారం 27 మార్చి 2025

## కొత్త జిల్లాలోని అధికారులకు
# పూర్తిస్థాయి అధికారాలు


రియల్‌టైమ్‌లో ప్రతి అంశాన్ని మానిటర్ చేద్దాం
అడ్మినిస్ట్రేషన్ రిఫార్మ్స్‌లో ఏపీ నెంబర్1
ఇంటింటికీ ఇంటర్నెట్ సదుపాయం కల్పిద్దాం
అయిదు దశల్లో సమస్యల పరిష్కారం
కలెక్టర్ల సదస్సులు స్పష్టం చేసిన సీఎం చంద్రబాబు




**అమరావతి మార్చి 26( రిపబ్లిక్ న్యూస్) :** జిల్లాలోని అధికారులతో సంబంధం లేకుండా కొత్త జిల్లాలో అధికారులకు పూర్తిస్థాయి అధికారులు ఇవ్వాలని సీఎం చంద్రబాబునాయుడు ఆదేశించారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో రెండవ రోజు కలెక్టర్ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సీఎం కీలక ఆదేశాలు జారీ చేశారు. ఆయా జిల్లాలోని అధికారులు స్వేచ్ఛగా వారి విధులను నిర్వహించుకునే అవకాశం కల్పించాలన్నారు. దీనిపై సంబంధించిన ఆదేశాలను హెచ్ఓడీలు రెండు రోజుల్లో జారీ చేయాలని తెలిపారు. కొత్త జిల్లాలలో ఎటువంటి స్టాఫ్ సమస్య లేకుండా స్టాఫ్ రెగ్యులేషన్ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పని ఒత్తిడికి తగ్గట్టుగా అధికారులు, సిబ్బందిని కేటాయించాలని వెల్లడించారు. ప్రతి జిల్లా హెడ్‌క్వార్టర్‌లోనూ ప్రత్యేకించి కొత్త జిల్లాల హెడ్ క్వార్టర్లలో కనీసం మూడు హోటల్స్ ఉండేలా చూడాలన్నారు. కొత్త జిల్లాల్లో మౌలిక వసతుల కల్పన అంశంపై కూ డా అధికారులు ప్రత్యేక దృష్టి సాధించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. మిగతాది 2లో...

## వైసీపీ హయాంలో మద్యం అక్రమ దందాపై
# అమిత్ షా ఆరా..?

- సమగ్ర దర్యాప్తునకు హామీ
- ఢిల్లీ మద్యం కుంభకోణానికి మించి ఏపీలో మద్యం అక్రమ వ్యాపారం జరిగిందన్న టీడీపీ ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయులు
- పార్లమెంటు సమావేశాలు జరుగుతుండగా తన కార్యాలయానికి పిలిపించుకున్న కేంద్రమంత్రి అమిత్ షా
- మద్యం కుంభకోణంపై వివరాలు తెలుసుకున్న కేంద్ర హోం మంత్రి



న్యూఢిల్లీ, **మార్చి 26( రిపబ్లిక్ న్యూస్) :** :జగన్ ప్రభుత్వ హయాంలో ఏపీలో మద్యం అక్రమ వ్యాపారం జరిగిందన్న టీడీపీపీ నేత లావు శ్రీకృష్ణదేవరాయుల ఆరోపణలపై కేంద్రం స్పందించింది. సోమవారం లోక్‌సభలో లావు మాట్లాడుతూ ఏపీలో మద్యం స్కాంకు కారకులైన వారిపై దర్యాప్తు చేసి, అవసరమైన చర్యలు తీసుకోవాలని, ఈడీ వంటి సంస్థలతో దర్యాప్తు జరిపించాలని విజ్ఞప్తి చేశారు. మిగతాది 2లో...

## మిథున్ రెడ్డికి హైకోర్టులో తాత్కాలిక ఊరట

వైసీపీ హయాంలో లిక్కర్ స్కామ్ పై సీఐడీ కేసు నమోదు
మిథున్ రెడ్డిని నిందితుడిగా చేర్చిన సీఐడీ
ఏప్రిల్ 3 వరకు మిథున్ రెడ్డిని అరెస్ట్ చేయవద్దన్న హైకోర్టు



**అమరావతి మార్చి 26( రిపబ్లిక్ న్యూస్) :** ఏపీ లిక్కర్ వ్యవహారంలో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డిని అరెస్ట్ చేస్తారంటూ కొన్ని రోజులుగా ప్రచారం జరుగుతోంది. మిగతాది 2లో...

## కొడాలి నానికి అస్వస్థత
### -గచ్చిబౌలి ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స



**అమరావతి మార్చి 26( రిపబ్లిక్ న్యూస్) :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత, మాజీ మంత్రి కొడాలి నాని అస్వస్థతకు గురయ్యారు. ప్రస్తుతం ఆయన హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయనకు తీవ్రమైన గ్యాస్ట్రిక్ సమస్య రావడంతో దానికి చికిత్స కొనసాగుతోంది. మిగతాది 2లో...

## భారీ సంఖ్యలో చెట్ల నరికివేత
# 'హత్య'తో సమానమే



తాజ్ ట్రాపెజియం జోన్ లో 454 చెట్లను కొట్టేయించిన వ్యాపారిపై సుప్రీంకోర్టు సీరియస్
ఆ చెట్లను తిరిగి పెంచడానికి కనీసం వందేళ్లు పడుతుందని వ్యాఖ్య
ఒక్కో చెట్టుకు రూ.1 లక్ష చొప్పున జరిమానా చెల్లించాలని ఆదేశం

# అన్ని కోణాల్లో దర్యాప్తు చేయాలి



పాస్టర్ ప్రవీణ్ కుమార్ మృతి...
చంద్రబాబు కీలక ఆదేశాలు
రోడ్డు ప్రమాదంలో పాస్టర్ మృతి
పాస్టర్ మృతిపై అనుమానాలు ఉన్నాయంటూ క్రైస్తవ సంఘాల ఆందోళన

# బెట్టింగ్ యాప్‌లపై విచారణ కోసం ప్రత్యేక టీం

ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్‌లపై రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు
నిషేధం విధించినప్పటికీ సరైన చర్యలు తీసుకోలేదన్న ముఖ్యమంత్రి
బెట్టింగ్ యాప్‌ల పై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోందన్న రేవంత్ రెడ్డి



**మార్చి 26( రిపబ్లిక్ న్యూస్) :** గేమింగ్, బెట్టింగ్ యాప్‌లపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్‌లపై మాజీ మంత్రి హరీశ్ రావు లేవనెత్తిన అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ప్రభుత్వం 2021లో ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్‌లపై నిషేధం విధించినప్పటికీ సరైన చర్యలు తీసుకోకపోవడం వల్ల ఇటీవల రాష్ట్రంలో పలు ఘటనలు చోటు చేసుకున్నాయని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రంలో గత కొద్దిరోజులుగా జరుగుతున్న ఘటనలపై కాంగ్రెస్ ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోందని అన్నారు. ఆన్‌లైన్ రమ్మీ వంటి ఇతర గేమ్‌ల నిరోధానికి, నిషేధానికి ప్రత్యేక విచారణ బృందాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు.
మిగతాది 2లో...

## లోక్‌సభలో ప్రతిపక్ష
# గొంతు నొక్కే కుట్ర



స్పీకర్ సభ నడిపే తీరు ఇది కాదు
మీడియాతో విపక్షనేత రాహుల్

న్యూఢిల్లీ, **మార్చి 26( రిపబ్లిక్ న్యూస్) :** లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీ స్పీకర్ ఓం బిర్లా తీరుపై మండిపడ్డారు. స్పీకర్ సభ నడుపుతున్న తీరు సరిగ్గా లేదని, ఇది అప్రజాస్వామికమని ఆయన వ్యాఖ్యానించారు. ఎన్నిసార్లు అభ్యర్థించినా స్పీకర్ తనకు మాట్లాడే అవకాశం ఇవ్వడంలేదని రాహుల్ ఆరోపించారు. రాహుల్ గాంధీ బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. 'సభలో ఏం జరుగుతుందో నాకు తెలియదు. నాకు మాట్లాడే అవకాశం ఇవ్వమని స్పీకర్‌ని ఎన్నిసార్లు అభ్యర్థించినా.. నాకు మాట్లాడేందుకు మైక్ ఇవ్వడం లేదు. సభను నడిపే పద్ధతి ఇది కాదు. మిగతాది 2లో...

## విశాఖలో లూలూ గ్రూపునకు
# తిరిగి భూ కేటాయింపు

కూటమి సర్కార్ మరో కీలక నిర్ణయం
ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం



**అమరావతి మార్చి 26( రిపబ్లిక్ న్యూస్) :** చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. విశాఖపట్నం హార్బర్ పార్క్ సమీపంలో లూలూ గ్రూప్‌నకు గతంలో కేటాయించిన 13.83 ఏకరాలను తిరిగి ఆ గ్రూప్‌నకు ప్రభుత్వం కేటాయించింది. ఈ మేరకు బుధవారం రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసింది. మిగతాది 2లో...

## పిఠాపురం ఆర్వోబికి
# రూ. 59.70 కోట్లు నిధులు

థ్యాంక్స్ చెప్పిన పవన్ కల్యాణ్

**వెలగపూడి :** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నియోజకవర్గం పిఠాపురం ప్రాంతంలో రోడ్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి రూ. 59.70 కోట్లు కేంద్రం మంజూరు చేసింది. అలాగే నిర్మాణానికి పాలనాపరమైన అనుమతులు ఇచ్చింది. దీనిపై పవన్ స్పందిస్తూ ఎన్నికల సమయంలో తాను ఈ రోడ్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి హామీ ఇచ్చానని గుర్తు చేశారు. మిగతాది 2లో...



రిపబ్లిక్



# నేడు విజయవాడలో రాష్ట్రస్థాయి ప్రభుత్వ ఇఫ్తార్

## ముఖ్యఅతిథిగా సీఎం చంద్రబాబు - రాష్ట్రస్థాయి ఇఫ్తార్ కు రూ. 75 లక్షల ఖర్చు

**అమరావతి మార్చి 26( రిపబ్లిక్ న్యూస్) :** విజయవాడలో పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని రాష్ట్రస్థాయి ఇఫ్తార్ నిర్వహణకు ప్రణాళికాబద్ధమైన, పటిష్టమైన ఏర్పాట్లను పూర్తి చేసినట్లు రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. బుధవారం ఇఫ్తార్ వేదిక ఏ ప్లస్ కన్వెన్షన్ వద్ద మైనారిటీ సంక్షేమ శాఖ సీఈఓ శ్రీధర్ , ఎన్టీఆర్ కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది తదితరులతో రాష్ట్రస్థాయి ఇఫ్తార్ కు సంబంధించి ఏర్పాట్ల విషయంపై మంత్రి ఫరూక్ సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల స్థాయిలో ఇఫ్తార్ ఏర్పాట్లు చేయడానికి ప్రభుత్వం నిర్ణయించిందని, ఇందుకోసం రూ. 1.50 కోట్లు నిధులను విడుదల చేయడం కూడా జరిగిందని పేర్కొన్నారు. ఈనెల 27వ తేదీన గురువారం విజయవాడలో ఎంజీ రోడ్డులో ఏ ప్లస్ కన్వెన్షన్ సెంటర్లో నిర్వహించే రాష్ట్రస్థాయి ఇఫ్తార్ ని



అధికార యంత్రాంగం, అన్ని ముఖ్య శాఖల సిబ్బంది సమన్వయంతో ముందుకు సాగి ఎలాంటి లోటుపాట్లు లేకుండా విజయవంతం చేయాలని ఆదేశించారు. రాష్ట్ర స్థాయి ఇఫ్తార్ కు ముఖ్యఅతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరవుతారని మంత్రి ఫరూక్ వెల్లడించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కూడా జిల్లా స్థాయి ఇఫ్తార్ ఏర్పాట్లు సంబంధించి ఆయా జిల్లాల కలెక్టర్లకు ఇప్పటికే ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లా స్థాయిలో నిర్వహించే ఏర్పాట్లకు జిల్లాలకు నిధులను కేటాయించి విడుదల చేయడం జరిగిందన్నారు. మైనార్టీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని అన్నారు. ముస్లిం మైనార్టీల కు సంబంధించి గత ప్రభుత్వం నిలిపివేసిన ఇమాములు, మౌజన్ల గౌరవ వేతనంను ప్రభుత్వం విడుదల చేసిన విషయం తెలిసిందేనని పేర్కొన్నారు. క్రిస్టియన్ మైనార్టీలకు సంబంధించి కూడా పాస్టర్ల వేతనాలకు ప్రభుత్వం ఇటీవల నిధులు విడుదల చేసిందన్నారు. అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో రాష్ట్ర స్థాయి ఇఫ్తార్ తో పాటు అన్ని జిల్లాల్లో నిర్వహించే ఇఫ్తార్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ఉన్నత స్థాయి నుంచి క్షేత్రస్థాయిలోని సిబ్బంది వరకు సమన్వయంతో ముందుకు సాగాలని మంత్రి ఫరూక్ సూచించారు

# విశాఖలో లూలూ గ్రూపునకు తిరిగి భూ కేటాయింపు

**అమరావతి మార్చి 26( రిపబ్లిక్ న్యూస్) :** విశాఖలో లూలూ గ్రూపునకు తిరిగి భూ కేటాయింపు విశాఖపట్నంలో లూలూ గ్రూప్ నిర్మించనున్న షాపింగ్ మాల్, హైపర్ మార్కెట్ల నిర్మాణానికి భూమి కేటాయించాలని ప్రభుత్వం జారీ చేసిన జీవోలో స్పష్టం చేసింది. అలాగే ఏపీఐఐసీ ద్వారా లూలూ గ్రూప్‌నకు విశాఖలో భూకేటాయింపులు చేయాలని జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొంది. అదే విధంగా విశాఖ బీచ్ రోడ్‌లోని హార్బర్ పార్కులో ఉన్న 13.43 ఎకరాలను ఏపీఐఐసీకి బదలాయించాలని వీఎంఆర్డీఏకు ప్రభుత్వం ఆదేశించింది. విశాఖపట్నం నగరంలో లూలూ గ్రూప్ సంస్థ అంతర్జాతీయ స్థాయి మాల్ నిర్మాణం, పెట్టుబడులకు ఎస్ఐపీబీలో ఆమోదించినట్టు పరిశ్రమల శాఖ ఇప్పటికే వెల్లడించింది. 2017లోనే విశాఖ బీచ్ రోడ్‌లోని హార్బర్ పార్కులో అంతర్జాతీయ కన్వెన్షన్ సెంటర్ ఏర్పాటుకు లూలూ గ్రూప్ ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే. అయితే 2023లో లూలూ గ్రూప్‌నకు గత ప్రభుత్వం చేసిన భూకేటాయింపులను వైసీపీ ప్రభుత్వం రద్దు చేసింది. ప్రస్తుతం మళ్లీ షాపింగ్ మాల్‌తోపాటు- హైపర్ మార్కెట్‌ల నిర్మాణం చేసేందుకు లూలూ గ్రూప్ ముందుకు వచ్చింది. ఈ ప్రతిపాదనలను పరిశీలించి భూ కేటాయింపులు చేయాల్సిందిగా ఏపీఐఐసీని పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్ ఆదేశించారు.

2014లో ఏపీలో టిడీపీ ప్రభుత్వం కొలువు తీరగానే విశాఖపట్నంలో లూలూ గ్రూప్ పెట్టుబడులు పెట్టేందుకు.. నాటి రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. అయితే 2019లో వైసీపీ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక గత టీడీపీ ప్రభుత్వం చేసుకున్న పలు ఒప్పందాలను జగన్ ప్రభుత్వం రద్దు చేసింది. అందులో లూలూ గ్రూప్ సైతం ఉంది. అయితే లూలూ గ్రూప్ తమిళనాడులో తన పెట్టుబడులు పెట్టింది. ఇప్పుడు కూటమి ప్రభుత్వం కొలువు దీరడంతో ఈ ఏడాది జనవరిలో సీఎం చంద్రబాబుతో లూలూ గ్రూప్ సంస్థల అధినేత అమరావతిలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు లూలూ కంపెనీ తన ఆసక్తిని కనబరిచింది. దీంతో గతంలో కేటాయించిన భూమిని తిరిగి కేటాయిస్తూ.. కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. విశాఖలో లులూ గ్రూప్ నిర్మించనున్న షాపింగ్ మాల్, హైపర్ మార్కెట్ల నిర్మాణానికి భూమి కేటాయించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఏపీఐఐసీ ద్వారా లులూ గ్రూప్‌నకు విశాఖలో భూకేటాయింపులు చేసేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. విశాఖ బీచ్ రోడ్‌లోని హార్బర్ పార్కులో ఉన్న 13.43 ఎకరాలను ఏపీఐఐసీకి బదలాయించాలని వీఎంఆర్డీఏకు ఆదేశాలు జారీ చేసింది. లులూ గ్రూప్ సంస్థ విశాఖ నగరంలో అంతర్జాతీయ స్థాయి మాల్ నిర్మాణం పెట్టుబడులకు ఎస్ఐపీబీలో ఆమోదించినట్టు- పరిశ్రమల శాఖ వెల్లడించింది. 2023లో లులూ గ్రూప్‌నకు చేసిన భూకేటాయింపులను వైకాపా ప్రభుత్వం రద్దు చేసింది.

# లోక్‌సభలో ప్రతిపక్ష గొంతు నొక్కే కుట్ర

ఎలాంటి ఆధారాలు లేకుండా స్పీకర్ నా గురించి అసత్యాలు మాట్లాడుతున్నారు. సభను పదేపదే వాయిదా వేస్తున్నారు. ఇదంతా ఎందుకు? నేను మాట్లాడేందుకు లేచి నిలబడడానికి ప్రయత్నించినప్పుడల్లా ఆయన లేచి వెళ్లిపోతున్నారు. సభలో మాట్లాడేందుకు ప్రతిపక్షసభ్యులకు మైక్ ఇవ్వాలి కదా. ఇవ్వడం లేదు. మేం ఏం చెప్పాలో అది చెప్పనివ్వడం లేదు. నేను ఏం చేయలేదు. నిశ్శబ్దంగా కూర్చున్నాను. ఒక్కమాట మాట్లాడలేదు. 7-8 రోజులుగా నాకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదు. ప్రధాని కుంభమేళా గురించి మాట్లాడారు. ఆ సమయంలో నేను నిరుద్యోగం గురించి మోడీని ప్రశ్నించాలని అనుకున్నాను. కానీ స్పీకర్ నాకు ఆ అనుమతి ఇవ్వలేదు. స్పీకర్ విధానం ఏంటో నాకు తెలియదు. ఇది ప్రజాస్వామ్యానికి విరుద్దం అని రాహుల్ ధ్వజమెత్తారు. లోక్‌సభలో తాను మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని ఎన్నిసార్లు విజ్ఞప్తి చేస్తున్న స్పీకర్ ఓం బిర్లా తనకు మైక్ ఇవ్వడం లేదని రాహుల్ గాంధీ స్పీకర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. తనకు మైక్ ఇవ్వమంటే స్పీకర్ పారిపోతున్నారని అన్నారు. ఇది సభ నడిపే పద్ధతి కాదని, ఎలాంటి ఆధారాలు లేకుండా స్పీకర్ తనపై అసత్యాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. 'మేము ఏం చెప్పాలి అని అనుకుంటున్నామో అది చెప్పాలి కదా.. అందుకు మైక్ ఇవ్వాలి. కానీ ఇవ్వడం లేదు. లోక్‌సభలో ప్రతిపక్షానికి అవకాశం ఇవ్వకుండా కుట్ర జరుగుతోందని.. ప్రధాని కుంభమేళ గురించి మాట్లాడిన రోజు తాను నిరుద్యోగం గురించి మాట్లాడుదాం అనుకుంటే.. అవకాశం ఇవ్వలేదని తెలిపారు. ఈ స్పీకర్ విధానం అర్థం కావడం లేదని.. ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ధ్వజమెత్తారు.

# బెట్టింగ్ యాప్‌లపై విచారణ కోసం ప్రత్యేక టీం



కొన్ని రోజులుగా ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లను ప్రమోషన్ చేసిన వారిపై కేసులు నమోదు చేసి విచారించామని, దీని వలన సమస్య పరిష్కారం కాదని అన్నారు. ఈ బెట్టింగ్ యాప్‌లను నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలంటే చాలామందిని విచారణ చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇందుకు ప్రభుత్వానికి అన్ని అధికారాలు కావాలని, ఈ బెట్టింగ్ యాప్‌లపై విచారణ జరిపేందుకు ప్రత్యేక విచారణ బృందాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లను నిర్వహిస్తున్న వారికి విధించే శిక్షను పెంచేందుకు వచ్చే సమావేశాల్లో సవరణ బిల్లును సభలో ప్రవేశపెడతామని ముఖ్యమంత్రి అన్నారు.

# కొత్త జిల్లాలోని అధికారులకు పూర్తిస్థాయి అధికారాలు

**(మొదటి పేజి తరువాయి)**

రాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా జిల్లా అభివృద్ధి ప్రణాళికలపై రాష్ట్రస్థాయిలో చర్చిస్తున్నామని సీఎం అన్నారు. పేదరిక నిర్మూలనకు సంపదను సృష్టించే టూరిజం తదితర అం శాలకే భవిష్యత్తు అంతా ప్రాధాన్యతనిస్తుందని, భౌతిక వాదమే వస్తుందని అన్నానని.. కాబట్టి తాను చెప్పేదంతా జిల్లా కలెక్టర్లు అందరూ అర్థం చేస్తుకుని క్షేత్ర స్థాయిలో రియల్ టైమ్‌లో అమలుపరిస్తే మంచి ఫలితాలు ఉంటాయని చెప్పుకొచ్చారు. ఏపీలో ఐదు జోన్‌లు ఉన్నాయన్నారు. జోన్-1 లో విశాఖపట్నం, జోన్-2 లో రాజమండ్రి, జోన్-3 లో రాజదాని అమరావతి, జోన్-4 లో తిరుపతి, జోన్-5 లో అనంతపురం పవర్ హబ్‌లుగా ఉన్నాయని తెలిపారు. ఆ పవర్ హబ్ల ఆధారంగా ఆయా జోన్లలోని అన్ని జిల్లాలను అభివృద్ధి పర్చే విధంగా జిల్లా కలెక్టర్లు జిల్లా అభివృద్ధి ప్రణాళికలను రూపొందించి అమలుపరిస్తే రాష్ట్ర భవిష్యత్తు ఎంతో ఉజ్వలంగా ఉంటుందని వెల్లడించారు. ప్రతి ఒక్క జోన్‌కు ఒక సీనియర్ అధికారిని ఇన్‌చార్జిగా ఉంచామన్నారు. ప్రతి జిల్లాకు ఇన్‌చార్జి మంత్రి కూడా ఉన్నారని తెలిపారు. వీరందరూ కలిసి ఆయన జిల్లాలను, ప్రాంతాలను ఏ విధంగా అభివృద్ధి చేయాలో సమగ్రంగా చర్చించి క్షేత్ర స్థాయిలో తగు చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారుర. గ్రామాల్లోని వాస్తవ విషయాలను తెలుసుకుని అందుకు తగ్గట్టుగా అభివృద్ధి కార్యాచరణ ప్రణాళికలను రూపొందించే విధంగా, గ్రామాల్లోని సమస్యలను తెలుసుకుని వాటిని రియల్ టైమ్‌లో పరిష్కరించేందుకై వచ్చే మాసం నుంచి సీనియర్ అధికారులు అంతా గ్రామాల్లో మూడు నాలుగు రోజులు పృటించాలని ప్రకటించనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. వెలగపూడి,

భవిష్యత్‌లో రాష్ట్ర అవసరాల కోసం సొంతంగా ఒక ఉపగ్రహాన్ని ఏర్పాటు చేయాలనే ఆలోచనలో ఉన్నామని సీఎం చంద్రబాబు అన్నారు. కలెక్టర్ల సదస్సులో రెండో రోజు పలు అంశాలపై దిశా నిర్ధేశం చేశారు. అవసరమైతే ఏపీలోని మూడు ప్రాంతాలకు మూడు ఉపగ్రహాల్ని ఏర్పాటు చేయవచ్చని చెప్పారు. ఉపగ్రహాలకు అనుబంధంగా డ్రోన్‌లు, సీసీటీవీ కెమెరాలు, ఐఓటీ పరికరాలు ఉంటాయని, వాటిని ఏఐతో అనుసంధానిస్తే సమాచార సేకరణతో పాటు ప్రజలకు రియల్‌టైమ్‌లో సేవలందించవచ్చని సూచించారు. ఇక.. ఇసుక అక్రమాలు సహా ప్రతి అంశాన్నీ రియల్‌టైమ్‌లో కనిపెట్టేందుకు ఉపగ్రహం ఉపయోగపడుతుందన్నారు.

**ఇంటింటికీ ఇంటర్నెట్ సదుపాయం..**

రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఇంటర్నెట్ సదుపాయం కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. పురపాలక శాఖ పట్టణాల్లో ఇంటింటికి కుళాయి ద్వారా మంచినీరు అందించే లక్ష్యాన్ని నిర్దేశించుకుందని తెలిపారు. గ్రామాల్లోనూ ఐదు దశల్లో కార్యక్రమాన్ని పూర్తి చేయాలని సంకల్పించినట్లు వివరించారు. జిల్లాల్లో జరుగుతున్న అన్ని ప్రాజెక్టుల పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లను ముఖ్యమంత్రి ఆదేశించారు. అది ఎలాంటి ప్రాజెక్టైనా సరే అది పెండింగ్‌లో పడకుండా పూర్తి చేయాలన్నారు.

**గత ప్రభుత్వ హయాంలో పెద్ద ఎత్తున బకాయిలు..**

కలెక్టర్ల సదస్సులో పీ4 కార్యక్రమంపై మాట్లాడిన సీఎం చంద్రబాబు వివిధ అంశాలను చర్చించారు. ఉద్యోగులు ప్రభుత్వంలో భాగమని అన్నారు. వారికి న్యాయంగా అందాల్సిన అలవెన్స్‌లను అందించకుండా గత ప్రభుత్వం ఏకంగా 20,637 కోట్లు ఎగ్గొట్టి బకాయిలు పెట్టిందన్నారు. తాము మాత్రం ఇబ్బందులున్నా బకాయిలు ఇస్తున్నామని అన్నారు. మిగిలిన వాటిని వెసులుబాటును బట్టి విడుదల చేస్తామని తెలిపారు. ఉద్యోగుల కుటుంబాలూ చేతనైనంతలో ఒక పేద కుటుంబాన్ని పైకి తీసుకురావడానికి కృషి చేయాలని కోరారు. పీ4 అనేది గేమ్ ఛేంజర్‌గా మారనుందని పేర్కొన్నారు.

**వలసలు వెళ్లకుండా నరేగా ఉపయోగించాలి..**

నరేగా పథకంపై అధికారులు ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌పై ముఖ్యమంత్రి స్పందించారు. వేసవి పూర్తయ్యేలోపు చెక్ డ్యామ్‌లన్నీ రిపేర్లు పూర్తి చేయాలని చెప్పారు. నరేగా నిధులు సక్రమంగా వినియోగంచుకుని పనులు చేయాలన్నారు. అటవీశాఖ నరేగా పథకం వినియోగించుకుని పచ్చదనం పెంపుదలకు కృషి చేయాలని కోరారు. వలసలు వెళ్లకుండా నిరోధించేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని అన్నారు. 2025-2026 ఆర్థిక సంవత్సరంలో నరేగా ద్వారా 4000ల కిలోమీటర్ల రహదార్లు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. 1.55 లక్షల పంట కుంటలు తవ్వాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. వేసవి ప్రణాళిక సమర్థంగా ఉండాలని చంద్రబాబు వెల్లడించారు.

# అన్ని కోణాల్లో దర్యాప్తు చేయాలి

## పాస్టర్ ప్రవీణ్ కుమార్ మృతి... చంద్రబాబు కీలక ఆదేశాలు

రాజమండ్రి శివారులో పాస్టర్ ప్రవీణ్ కుమార్ మృతిపై వస్తున్న ఆరోపణలపై ఏపీ సీఎం చంద్రబాబు స్పందించారు. పాస్టర్ మృతిపై అన్ని కోణాల్లో దర్యాప్తు జరపాలని ఆదేశించారు. ఈ ఘటనపై రాష్ట్రం హెూం మంత్రి అనిత తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ నరసింహ కిశోర్ కు ఫోన్ చేసి ఘటనపై ఆరా తీశారు. ఘటన జరిగిన ప్రాంతంలో సీసీ కెమెరాల ఫుటేజీలను పరిశీలించాలని ఆదేశించారు. రాజానగరం సీఐ వీరయ్యగౌడ్ మాట్లాడుతూ రాజమండ్రి శివారు కొంతమూరు వద్ద రోడ్డు ప్రమాదం జరిగిందని... ఈ ప్రమాదంలో పాస్టర్ ప్రవీణ్ మరణించాడని చెప్పారు. హైదరాబాద్ నుంచి బుల్లెట్ పై బయల్దేరిన ప్రవీణ్... అర్ధరాత్రి సమయంలో ప్రమాదానికి గురయ్యారని తెలిపారు. రహదారి పైనుంచి ప్రమాదవశాత్తు కిందకు జారిపోయారని... వాహనం అతనిపై పడిపోవడంతో ఆయనకు బలమైన గాయాలయ్యాయని, ఈ ప్రమాదంలో ఆయన ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. ఉదయం 9 గంటల వరకు ఆయనను ఎవరూ గమనించలేదని తెలిపారు. మరోవైపు, ప్రవీణ్ కుమార్ మృతిపై అనుమానాలు ఉన్నాయంటూ క్రైస్తవ సంఘాలు రాజమండ్రిలో ఆందోళన చేపట్టాయి. ఈ నేపథ్యంలో చంద్రబాబు విచారణకు ఆదేశించారు.

# పిఠాపురం ఆర్వోబికి రూ. 59.70 కోట్లు నిధులు

**(మొదటి పేజి తరువాయి)**

ఇప్పుడు ఆ హామీ నెరవెరుతున్నందకు సంతోషంగా ఉందన్నారు..ఉప్పాడ-సామర్లకోట రహదారిలో రైల్వే క్రాసింగ్ కారణంగా ప్రజలు తీవ్ర ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పవన్ చెప్పారు. ఈ బ్రిడ్జ్ పూర్తయితే వాహన రాకపోకలు సులభతరం అవుతాయని ప్రజల ప్రయాణ సమయం సులభతరం అవుతుందని అన్నారు. కేంద్ర రహదారి మౌలిక వసతుల నిధి 'సేతు బంధన్' పథకంలో భాగంగా ఈ నిర్మాణాన్ని చేపట్టినట్టు తెలిపారు. నిధులు మంజూరు చేసిన ప్రధాని మోదీ, కేంద్ర రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నానని చెప్పారు. వంతెన నిర్మాణం త్వరగా పూర్తికావాలని ఆశిస్తున్నానని తెలిపారు.

# భారీ సంఖ్యలో చెట్ల నరికివేత 'హత్య'తో సమానమే

**(మొదటి పేజి తరువాయి)**

పెద్ద సంఖ్యలో చెట్లను నరికివేయడం మనిషిని చంపేయడానికి ఏమాత్రం తీసిపోని నేరమని అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. ఎలాంటి అనుమతులు తీసుకోకుండా తాజ్ ట్రాపెజియం జోన్ లో ఏకంగా 454 చెట్లను నరికివేయడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. దీనిపై మధురకు చెందిన దాల్మియా ఫార్మ్స్ కంపెనీ యాజమాన్యంపై తీవ్రంగా మండిపడింది. కొట్టేసిన చెట్ల స్థానంలో తిరిగి పచ్చదనం నెలకొల్పాలంటే కనీసం వందేళ్లు పడుతుందని పేర్కొంది. పర్యావరణానికి హాని కలిగించే వారి విషయంలో ఎలాంటి జాలి, దయ చూపాల్సిన అవసరం లేదని వ్యాఖ్యానించింది. చెట్ల నరికివేతకు పాల్పడిన దాల్మియా ఫార్మ్స్ యజమానికి భారీ మొత్తంలో జరిమానా విధించింది. నరికివేసిన 454 చెట్లకు సంబంధించి ఒక్కో చెట్టుకు రూ. లక్ష చొప్పున ఫైన్ విధిస్తూ తీర్పు వెలువరించింది. దీంతోపాటు తాజ్ ట్రాపెజియం జోన్ సమీపంలో మొక్కల పెంపకం చేపట్టాలని నిందితుడిని ఆదేశించింది. ఈ సందర్భంగా 2019లో ఇచ్చిన ఆదేశాలను కోర్టు గుర్తుచేసింది. తాజ్ ట్రాపెజియం జోన్ పరిధిలో అటవీ ప్రాంతం కానిచోట, ప్రైవేటు వ్యక్తుల ఆధీనంలోని భూముల్లో చెట్ల నరికివేతకు అనుమతి తప్పనిసరి చేస్తూ ఆదేశాలు జారీ చేసిన విషయాన్ని తన తీర్పులో ఉదహరించింది. ఈ మేరకు సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ అభయ్ ఓకా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్ నేతృత్వంలోని బెంచ్ ఈ తీర్పు వెలువరించింది.

# వైసీపీ హయాంలో మద్యం అక్రమ దందాపై అమిత్ షా ఆరా..

**(మొదటి పేజి తరువాయి)** ఈ నేపథ్యంలో నిన్న పార్లమెంటు సమావేశాలు జరుగుతుండగా శ్రీకృష్ణదేవరాయులను ప్రత్యేకంగా తన కార్యాలయానికి పిలిపించుకున్న కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ఆయనను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఢిల్లీ మద్యం కుంభకోణంతో పోల్చితే ఏపీలో ఎన్నో రెట్లు అధికంగా కుంభకోణం జరిగిందని అమిత్ షాకు లావు వివరించారు. ఇందుకు సంబంధించిన పత్రాలను అందజేశారు. రూ. 90 వేల కోట్ల మద్యం వ్యాపారంలో రూ. 18 వేల కోట్లు దుర్వినియోగం అయ్యాయని, మరో రూ. 4 వేల కోట్లు బినామీ పేర్లతో దుబాయ్, ఆఫ్రికాలకు తరలించారన్న ఆరోపణలపైనా అమిత్ షా ఆరా తీసినట్టు తెలిసింది. హైదరాబాద్‌కు చెందిన ఎన్.సునీల్‌రెడ్డి దుబాయ్‌కు రూ. 2 వేల కోట్లను తరలించినట్టుగా ధ్రువీకరించే కీలక పత్రాలను ఈ సందర్భంగా అమిత్ షాకు ఎంపీ శ్రీకృష్ణదేవరాయులు అందించారు. ఏపీ మద్యం కుంభకోణంపై దర్యాప్తు జరిపిస్తామని ఈ సందర్భంగా హెూం మంత్రి ఆయనకు హామీ ఇచ్చినట్టు తెలిసింది. ఈ కుంభకోణం కారణంగానే ఒక ఎంపీ రాజీనామా చేసి రాజకీయాల నుంచి తప్పుకున్నారని ఈ సందర్భంగా లావు వివరించారు. ప్రభుత్వ దుకాణాల్లో జరిగిన రూ. 99 వేల కోట్ల అమ్మకాల్లో రూ. 690 కోట్లు మాత్రమే డిజిటల్ లావాదేవీలు జరిగాయని, మిగిలిన సొమ్ము నుంచి అత్యధిక భాగం జగన్, ఆయన అనుయాయులు కొల్లగొట్టారని లావు ఆరోపించారు. 2019-24 మధ్య వైసీపీ ప్రభుత్వం 38 కొత్త బ్రాండ్లను ప్రవేశపెట్టిందని, అవన్నీ అధికార పార్టీ అనుబంధ వ్యాపారులకు చెందినవని వివరించారు. మద్యం విక్రయాల ద్వారా 26 కొత్త కంపెనీలు భారీగా లాభాలు ఆర్జించాయని, రూ. 20,356 కోట్ల విలువైన మద్యం అమ్మకాలను గోప్యంగా నిర్వహించారని ఎంపీ లావు ఆరోపించారు.

# మిథున్ రెడ్డికి హైకోర్టులో తాత్కాలిక ఊరట

**(మొదటి పేజి తరువాయి)**

వైసీపీ హయాంలో మద్యం కుంభకోణం జరిగిందని సీఐడీకి ఫిర్యాదులు అందాయి. దీంతో సీఐడీ పోలీసులు కేసు నమోదు చేశారు. మిథున్ రెడ్డిని నిందితుడిగా చేర్చారు. దీంతో, ఆయన ముందస్తు బెయిల్ కోసం గతంలోనే ఏపీ హైకోర్టులో పిటిషన్ వేశారు.

ఈ పిటిషన్ ను విచారించిన ఏపీ హైకోర్టు మిథున్ రెడ్డికి తాత్కాలిక ఊరటను కల్పించింది. మిథున్ రెడ్డి పిటిషన్ పై ఏప్రిల్ 3న తీర్పును వెలువరిస్తామని... అంతవరకు ఆయనను అరెస్ట్ చేయవద్దని సీఐడీ పోలీసులను ఆదేశించింది. మరోవైపు, టీడీపీ ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు నిన్న లోక్ సభలో ఏపీ లిక్కర్ కుంభకోణం అంశాన్ని లేవనెత్తారు. సభ కొనసాగుతుండగానే కేంద్ర హెూం మంత్రి అమిత్ షా కృష్ణదేవరాయలును పార్లమెంట్ లోని తన కార్యాలయానికి పిలిపించుకుని లిక్కర్ స్కామ్ గురించి వివరాలను స్వయంగా తెలుసుకున్నారు. ఈ పరిణామాలు ఏపీ రాజకీయాల్లో ప్రకంపనలు పుట్టిస్తున్నాయి.

# కొడాలి నానికి అస్వస్థత

**(మొదటి పేజి తరువాయి)**

మంగళవారం రాత్రి ఉన్నట్టుండి గ్యాస్ట్రిక్ సమస్య రావడంతో ఆసుపత్రికి వెళ్లారు. వైద్యపరీక్షల తర్వాత ఆయనకు చికిత్సను అందిస్తున్నారు. కొడాలి నాని ఆరోగ్య పరిస్థితిపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. కొడాలి నాని అస్వస్థతకు గురయ్యారనే వార్త తెలియగానే వైసీపీ నేతలు ఆయనను పరామర్శించేందుకు, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పేందుకు ఏఐజీ ఆసుపత్రికి వస్తున్నారు. ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కొడాలి నానిని మాజీ మంత్రి పేర్ని నాని పరామర్శించారు. కుటుంబ సభ్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. 2019లో గుడివాడ నుండి ఎమ్మెల్యేగా 4వ సారి విజయం సాధించిన కొడాలి నాని వైసీపీ ప్రభుత్వంలో పౌరసరఫరాల శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. ప్రతిపక్షాలపై విమర్శలు చేసే మంత్రుల్లో కొడాలి నాని ముందుండే వారు. ముఖ్యంగా చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్ లపై తీవ్ర పదజాలంతో కొడాలి నాని విరుచుకుపడేవారు. 2024 ఎన్నికల్లో పరాజయం తర్వాత ఆయన పూర్తిగా సైలెంట్ మోడ్ లోకి వెళ్ళిపోయారు. కొడాలి నాని అస్వస్థతకు గురయ్యారన్న వార్తతో పార్టీ నేతలు, అభిమానులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ప్రార్థనలు చేస్తున్నారు.

# తిరుమల విద్యాదాన ట్రస్టుకు విరాళం




తిరుమల, మార్చి 26( రిపబ్లిక్ న్యూస్) : రాజమహేంద్రవరానికి చెందిన తిరుమల విద్యా సంస్థల చైర్మన్ నున్న తిరుమలరావు, నున్న సరోజినిదేవి దంపతులు తిరుమల శ్రీవేంకటేశ్వర విద్యాదాన ట్రస్టుకు బుధవారం రూ.1,01,11,111 విరాళంగా అందించారు. ఈ మేరకు శ్రీవారి ఆలయంలోని రంగనాయకులు మండపంలో టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరికి విరాళం డీడీని అందజేశారు. ఈ సందర్భంగా దాతలను చైర్మన్, అదనపు ఈవో అభినందించారు. తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో కంపార్టుమెంట్లు నిండిపోయాయి. ఎంబీసీ వరకు భక్తులు క్యూలైన్లో నిలబడి ఉన్నారు. టోకెన్లు లేని భక్తుకు 24 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధికారులు తెలిపారు. నిన్న స్వామివారిని 64,252 మంది భక్తులు దర్శించుకోగా 25,943 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 3.68 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు.

# పారదర్శకంగా వృత్తి పన్ను వసూళ్లు

## ఏప్రిల్ 1 నుంచి వృత్తి పన్ను వసూలు

## రాష్ట్ర పన్నుల జాయింట్ కమిషనర్ ఎస్.ప్రశాంత్ కుమార్

విజయవాడ,, మార్చి 26( రిపబ్లిక్ న్యూస్) :
వృత్తి పన్ను వసూళ్లను సరళీకృతం చేసి మరింత పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరిగిందని విజయవాడ 1, 2 డివిజన్ వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ ఎస్.ప్రశాంత్ కుమార్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. వాణిజ్య పన్నుల శాఖ ద్వారా వృత్తి పన్నుదారుల నుంచి పన్నుల వసూలును పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వృత్తి పన్ను వసూలు బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం వాణిజ్య పన్నుల శాఖకు అప్పగించడం జరిగిందని వెల్లడించారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వృత్తి పన్ను వసూళ్లను వాణిజ్య పన్నుల శాఖకు అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో ఎంఎస్ నెం.63 జారీచేసిందని, ఇది ఏప్రిల్ 1 నుంచి





అమల్లోకి వస్తుందన్నారు. వివిధ వర్గాలకు చెందిన వేతన జీవులు, వ్యాపారులు, స్వయం ఉపాధి పొందుతున్న వ్యక్తులు వారికి నిర్దేశిరచిన రేట్ల ప్రకారం వృత్తి పన్ను చెల్లించాల్సి ఉంటు–ఒదన్నారు. దుకాణ యజమానులు, రూ. 10 లక్షల కంటే అధిక వార్షిక టర్నోవర్ ఉన్న జీఎస్‌టీ పన్ను చెల్లింపుదారులు వృత్తి పన్ను చెల్లించాల్సి ఉంటుందన్నారు. వాణిజ్య, వ్యాపార, పారిశ్రామిక సంస్థల్లో పనిచేసే ఉద్యోగులకు నెలకు రూ. 15 వేల కంటే ఎక్కువ జీతం చెల్లిస్తున్న యజమానులు ఉద్యోగుల తరఫున ప్రభుత్వానికి వృత్తి పన్ను చెల్లించాలని ఆయన వివరించారు. 2025, మార్చి పన్ను కాలానికి నెలవారీ ప్రొఫెషనల్ ట్యాక్స్ రిటర్న్‌ను వెబ్‌సైట్లో లాగిన్ అయి దాఖలు చేయాలని జాయింట్ కమిషనర్ ప్రశాంత్ కుమార్ తెలిపారు.

# బెట్టింగ్ లపై ఉక్కుపాదం

**బెట్టింగ్ ల నియంత్రణకు ప్రత్యేక చట్టాన్ని తీసుకొద్దామని వ్యాఖ్య**

**నేరాలను తగ్గించేందుకు పోలీసులు టెక్నాలజీని వాడుకోవాలని సూచన**



**అమరావతి**, మార్చి 26( రిపబ్లిక్ న్యూస్) :
బెట్టింగ్ యాప్ లు ఎంతో మంది జీవితాలను సర్వనాశనం చేస్తున్నాయి. వీటి బారిన పడిన ఎందరో ఆత్మహత్యలు చేసుకున్నారు. ఈ యాప్ లను సినీ నటులు, యూట్యూబర్లు, క్రీడాకారులు ప్రమోట్ చేస్తుండటంతో... ఎంతోమంది వీటికి ఆకర్షితులవుతున్నారు. ఒక్కసారి బెట్టింగ్ వలలో పడ్డారంటే... ఇక బయట పడటం దాదాపు అసాధ్యమనే చెప్పొచ్చు. ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో బెట్టింగ్ భూతం కలకలం రేపుతోంది. ఈ యాప్ లను ప్రమోట్ చేసిన పలువురు సెలబ్రిటీలు కేసులు ఎదుర్కొంటున్నారు.తాజా పరిణామాల నేపథ్యంలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఆన్ లైన్ బెట్టింగ్ పై ఉక్కుపాదం మోపుదామని ఆయన అన్నారు. బెట్టింగ్ లను నియంత్రించేందుకు ప్రత్యేక చట్టాన్ని తీసుకొద్దామని తెలిపారు. మనం తీసుకునే నిర్ణయాలు ఆన్ లైన్ గ్యాంబ్లింగ్ ను పూర్తిగా అరికట్టేలా ఉండాలని చెప్పారు. రాష్ట్రంలో నేరాలు తగ్గినప్పటికీ... ఆర్థిక నేరాలు పెరిగాయని చంద్రబాబు చెప్పారు. గంజాయి సాగు కూడా తగ్గిందని తెలిపారు. నేరస్తులు చాలా తెలివిగా ఉంటారని... సాక్ష్యాలు దొరకకుండా మాయం చేస్తారని చెప్పారు. నేరస్తుల్లో కొందరు పారిపోతారని.... మరికొందరు నేరాన్ని పక్క వ్యక్తులపై తోసేస్తారని... వైఎస్ వివేకా హత్య కేసు దీనికి ఉదాహరణ అని అన్నారు. నేరాలను తగ్గించేందుకు పోలీసులు టెక్నాలజీని వాడుకోవాలని సూచించారు. నేరాలకు సంబంధించి ఫోరెన్సిక్ ఎవిడెన్స్ సేకరణలో జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. మావోయిస్టుల విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. నేరాల నియంత్రణకు ప్రజల సహకారం కూడా తీసుకోవాలని చెప్పారు.

# పశ్చిమ గోదావరి జిల్లా అభివృద్ధికి చర్యలు

**మొల్తూరు, పెరుగొండ సమస్యలపై దృష్టి - డిప్యూటి సిఎం ఆదేశాలతో 28న గ్రామసభలు**

అమరావతి,, మార్చి 26( రిపబ్లిక్ న్యూస్) : గ్రామీణిభివృద్ధి శాఖను ప్రత్యేక స్వీకరించి, అభివృద్ధిపై దృష్టి సారించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. పశ్చిమ గోదావరి జిల్లాపై ఇప్పుడు ఫోకస్ పెట్టారు. చిన్నతనంలో పవన్ పెరిగిన ప్రాంతాలైన మొగల్తూరు, పెనుగొండ గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఇప్పటికే తన పేషీ అధికారులకు ఆదేశాలిచ్చారు. దీంతో, మొగల్తూరు, పెనుగొండ గ్రామాల అభివృద్ధికి కోసం ఈ నెల 28న గ్రామ అభివృద్ధి సభలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. 28వ తేదీ ఉదయం మొగల్తూరు, సాయంత్రం పెనుగొండల్లో గ్రామలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేషి అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించనున్న అభివృద్ధి సభల్లో గ్రామస్తులు, అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహిస్తారు. ఆయా గ్రామాలకు కావల్సిన అభివృద్ధి పనులు, మౌలిక వసతుల కల్పనపై చర్చించి వాటిపై దృష్టిపెడతారు. అదే సమయంలో అయా గ్రామాల్లో ఉన్న వివిధ సమస్యలపై ప్రజలు ఇచ్చే అర్జీలను సైతం అధికారులు స్వీకరించి వాటి



పరిష్కారంపై దృష్టిపెడతారు. తమ గ్రామాలకు సంబంధించి పవన్ కల్యాణ్ ప్రత్యేక దృష్టి పెట్టారని.. అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అధికారులకు చెప్పుకునే అవకాశం రావడంతో పెనుగొండ, మొగల్తూరు గ్రామానికి చెందిన ప్రజలు వివిధ సమస్యలను వారి దృష్టికి తీసుకువచ్చేందుకు సిద్ధమవుతున్నారు. డ్రైనేజీ వ్యవస్థ, ఫైర్ ఇంజన్లు, ఇతర మౌలిక వసతుల కల్పన అంశాలపై అధికారులకు విన్నవించేందుకు సిద్ధమవుతున్నారు. ఇదే సమయంలో పెనుగొండ గ్రామానికి సంబంధించి ఉన్న సమస్యలు అన్నింటిని అధికారుల దృష్టికి తీసుకువచ్చేందుకు ప్రతి ఒక్కరు సభకి హాజరుకావాలని ఇప్పటికే జనసేన నాయకులు ప్రచారాన్ని ముమ్మరం చేశారు.. మరోవైపు మొగల్తూరు గ్రామంలో ఎప్పటి నుంచో ఇబ్బందికరంగా ఉన్న డ్రైనేజీ, రహదారుల విస్తరణ వంటి అంశాలతో పాటు– పర్యాటకంగా ప్రాంతంలో అభివృద్ధి చేయడానికి ఉన్న అవకాశాలపై అధికారులకు విన్నవించేందుకు సిద్ధమవుతున్నారు. వర్షాకాలంలో మురుగునీరు నేరుగా పంట కాలవల్లోకి చేరుతున్న పరిస్థితిపై అక్కడే రైతులకు జరుగుతున్న నష్టాన్ని వివరించేందుకు రైతుల సైతం సిద్ధమవుతున్నారు. ఇంతకాలం సమస్యలు అపరిష్కృతంగా ఉండడానికి కారణాలు ఏంటి, భవిష్యత్తులో ఆయా గ్రామాల్లో చేయబోయే అభివృద్ధి పనులు ఏంటనే అంశాలను మరింత లోతుగా ఆరా తీస్తున్నారు.

# లిక్కర్ ప్రకంపనలు...
# ఏపీలో రాజకీయ భూకంపం

**అమరావతి**, మార్చి 26( రిపబ్లిక్ న్యూస్) :
ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ నెలల తరబడి జైలులో ఉన్నారు. లిక్కర్ స్కామ్ ఏపీని కట్టి కుదపనుందా అంటే జవాబు అవును అనే వస్తోంది. ఢిల్లీలో లిక్కర్ స్కామ్ రాజకీయంగా ఎంతలా సంచనలం రేపిందో అందరికీ తెలిసిందే. ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ నెలల తరబడి జైలులో ఉన్నారు. చివరికి ఆయన మాజీ సీఎం అయిపోయారు. ఇపుడు చూస్తే ఏపీలో కూడా లిక్కర్ స్కామ్ ప్రకంపనలు కనిపిస్తున్నారు. ఆ మేరకు వడివడిగా అడుగులు పడుతున్నాయి. మొన్నటికి మొన్న టీడీపీ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు పార్లమెంట్ లో ఇదే అంశం ప్రస్తావించారు. ఏపీలో లిక్కర్ స్కామ్ ఢిల్లీ లిక్కర్ స్కామ్ కంటే ఎన్నో రెట్లు ఎక్కువని ఆయన అన్నారు. అంతే కాదు లిక్కర్ స్కామ్ లో మనీ లాండరింగ్ కి కూడా పాల్పడ్డారని ఆరోపిస్తున్నారు. ఇక లిక్కర్ స్కామ్ విషయంలో పరిణామాలు చకచకా సాగుతున్నాయి. కేంద్ర హెూం మంత్రి అమిత్ షాను టీడీపీకి చెందిన ఎంపీలు కలవడం జరిగింది. ఈ కేసులో ఈడీ ద్వారా విచారణకు ఆదేశించాలని కూడా కోరారని చెబుతున్నారు. ఇక ముఖ్యమంత్రి చంద్రబాబుని ఉండవల్లిలోని ఆయన నివాసంలో బుధవారం ఎంపీ లావు కలసి ఇదే విషయం చర్చించారు అని అంటున్నారు. ఏపీలో 18 వేల కోట్లకు పై చిలుకు లిక్కర్ స్కామ్ జరిగింది అని అంటున్నారు. ఇందులో నాలుగు వేల కోట్ల రూపాయలు విదేశాలకు నగదు రూపంలో తరలివెళ్లి చేతులు మారిందని ఆరోపిస్తున్నారు. అంతే కాదు వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 2019 నుంచి 2024 మధ్యలో లిక్కర్ షాపులను ప్రభుత్వమే నిర్వహించింది. నాసి రకం బ్రాండ్లతో మద్యం అమ్మకాలు సాగాయని అంటున్నారు. అదే విధంగా డిస్టిలరీ కంపెనీల నుంచి పెద్ద ఎత్తున ముడుపులు వైసీపీ పెద్దలు స్వీకరించారు అన్నది మరో ఆరోపణగా ఉంది. ఇక ఈ విషయంలో కేంద్రం వద్ద ఉన్న సీబీఐ లేదా ఈడీ దర్యాప్తును కోరుతున్నారు. అదే



సమయంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రత్యేక దర్యాప్తు సంస్థను వేసి మరీ లిక్కర్ స్కామ్ విషయంలో నిగ్గు తేల్చాలని చూస్తున్నారు. ఇక చూడబోతే ఈ వ్యవహారం మొత్తం జగన్ వైపుగా వస్తోంది అని అంటున్నారు. దీని మీద మాజీ మంత్రి పేర్ని నాని మీడియాతో మాట్లాడుతూ జగన్ ని ఏదో విధంగా ఇబ్బంది పెట్టాలనే ఈ విధంగా చేస్తున్నారని ఆరోపించారు. లిక్కర్ స్కామ్ విషయంలో నాడు వైసీపీలోని పెద్దలు వారి సన్నిహితులు ఉన్నారని దీని మీద లోతైన దర్యాప్తు అవసరం అని కూటమి ప్రభుత్వం భావిస్తోంది. మొత్తం మీద చూస్తే కనుక మరి కొద్ది రోజులలో ఏపీలో రాజకీయ భూకంపం వచ్చే అవకాశం ఉందని అంటున్నారు. వైసీపీ బిగ్ షాట్స్ ని టార్గెట్ గా చేసుకుని లిక్కర్ స్కామ్ లో పావులు కదుపుతారని అంటున్నారు. ఈ మొత్తం పరిణామాలు ఇపుడు ఏపీలో రాజకీయంగా వేడి పుట్టిస్తున్నాయి. ఏపీలో ఇప్పటిదాకా అరెస్టు అయిన వారు అంతా ఒక ఎత్తు అయితే ఏకంగా కుంభస్థలాన్ని బద్దలు కొట్టేలా అగ్ర నేతలనే అరెస్ట్ చేయాలన్నది ఆలోచనగా ఉందని అంటున్నారు. మరి సీబీఐ కానీ ఈడీ కానీ ఈ విషయంలో రంగంలోకి దిగుతుందా అన్నది చర్చగా ఉంది. అదే కనుక జరిగితే ఏపీలో రాజకీయం పీక్స్ కి చేరుకుంటుంది అని అంటున్నారు. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

## అక్రమ దందాపై అమిత్ షా ఆరా..

ఈ నేపథ్యంలో నిన్న పార్లమెంటు సమావేశాలు జరుగుతుండగా శ్రీకృష్ణదేవరాయులను ప్రత్యేకంగా తన కార్యాలయానికి పిలిపించుకున్న కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ఆయనను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఢిల్లీ మద్యం కుంభకోణంతో పోల్చితే ఏపీలో ఎన్నో రెట్లు అధికంగా కుంభకోణం జరిగిందని అమిత్ షాకు లావు వివరించారు. ఇందుకు సంబంధించిన పత్రాలను అందజేశారు. రూ. 90 వేల కోట్ల మద్యం వ్యాపారంలో రూ. 18 వేల కోట్లు దుర్వినియోగం అయ్యాయని, మరో రూ. 4 వేల కోట్లు బినామీ పేర్లతో దుబాయ్, ఆఫ్రికాలకు తరలించారన్న ఆరోపణలపైనా అమిత్ షా ఆరా తీసినట్టు తెలిసింది.

# 14 ఏళ్లలో 81శాతం తగ్గిన నక్సల్స్ హింస

న్యూఢిల్లీ,, మార్చి 26( రిపబ్లిక్ న్యూస్) :గడచిన 14 ఏళ్లలో దేశంలో నక్సల్ హింస 81 శాతం తగ్గిందని హోం వ్యవహారాల మంత్రిత్వశాఖ బుధవారం రాజ్యసభకు తెలిపింది. 2010 నుండి 1,936 సంఘటనలతో గరిష్టస్థాయిలో ఉందని హోం వ్యవహారాల మంత్రిత్వశాఖ పేర్కొంది. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి
నిత్యానంద్ రారు నేడు రాజ్యసభలో మాట్లాడుతూ.. 2024లో నక్సల్ వయెలెన్స్ సంఖ్య 374కి తగ్గిందని అన్నారు. పౌరులు, భద్రతా దళాలు మరణాల సంఖ్య 2010లో 1,005గా ఉంటే.. 2024కి 150కి తగ్గింది. అంటే 85 శాతం తగ్గుదల ఉంది అని ఆయన అన్నారు. కాగా, నక్సల్ హింస కేసులు 2023లో 485, 2022 : 413, 2021 : 361, 2020 : 470, 2010 : 501 నమోదయ్యాయి.

---


## పాస్టర్ మృతిపై లోతైన విచారణ
## హోంమంత్రి అనిత వెల్లడి

రాజమండ్రి,, మార్చి 26( రిపబ్లిక్ న్యూస్) : పాస్టర్ పగడాల.ప్రవీణ్ మృతిపై లోతైన విచారణ చేయిస్తున్నామని హోం మంత్రి అనిత వెల్లడించారు. డీఎస్పీ స్థాయి పోలీసు అధికారుల కమిటీ విచారణ చేపట్టిందని తెలిపారు. ప్రభుత్వం పారదర్శకంగా ఈ ఘటనపై దర్యాప్తు చేస్తోందన్నారు. రాజమండ్రిలో పాస్టర్ ప్రవీణ్ మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహిస్తున్నామని అన్నారు. దీనిని కేవలం యాక్సిడెంట్‌గా మాత్రమే పరిగణించటం లేదని హోం మంత్రి స్పష్టం చేశారు. ఈ ఘటనపై అన్ని కోణాల్లోనూ దర్యాప్తు జరుగుతోందన్నారు. రాజకీయంగా, మతపరంగా విద్వేషాలు రగిల్చేలా వ్యవహరించొద్దని ప్రభుత్వం విజ్ఞప్తి చేస్తోందన్నారు. ప్రమాదవశాత్తూ ఈ ఘటన జరిగిందా ? ఏమైనా ఇం–టె–న్షన్ ఉందా ? అన్న దానిపైనా విచారణ చేస్తున్నామన్నారు. అనుమానాస్పద మృతిగానే ఈ ఘటనపై ఎఫ్ఐఆర్ నమోదు చేశామన్నారు. ఘటనా స్థలికి సమీపంలో కాల్ డేటా రికార్డులు కూడా తీసుకుంటు–న్నామన్నారు. దర్యాప్తు విషయంలో ఎవరికీ ఎలాంటి అభద్రతా భావన అవసరం లేదని హోం మంత్రి తెలిపారు.

--------------

# జపాన్ ప్రతినిధి బృందంతో సీఎం చంద్రబాబు సమావేశం

అమరావతి,, మార్చి 26( రిపబ్లిక్ న్యూస్) రాజధాని అమరావతిలో ఈరోజు జపాన్ రాయబారి కెయిచి ఓనో నేతృత్వంలోని ప్రతినిధి బృందంతో సమావేశమైనట్లు సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. ఈ భేటీలో పరస్పర సహాయసహకారాలపై కీలక చర్చ జరిగినట్లు ముఖ్యమంత్రి 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా వెల్లడించారు.



"ఈరోజు అమరావతిలో జపాన్ రాయబారి కెయిచి ఓనో నేతృత్వంలోని ప్రతినిధి బృందంతో సమావేశమయ్యాం. ఆర్థిక సంబంధాలను బలోపేతం చేయడం, ఆంధ్రప్రదేశ్‌లో జపాన్ పెట్టుబడులను విస్తరించడంపై చర్చలు జరిగాయి. వృద్ధికి కొత్త అవకాశాలను అందించడానికి నౌకానిర్మాణం, ఎలక్ట్రానిక్స్, రసాయనాలు, ఆటోమొబైల్స్, విద్య వంటి వివిధ రంగాలలో సహకారాన్ని అన్వేషించడంపై మా చర్చలు కొనసాగాయి" అని సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు.

# ఆస్తి పన్నుకు మాత్రమే 50% వడ్డీ మాఫీ

**-నగరపాలక అదనపు కమిషనర్ ఆర్.జి.వి. క్రిష్ణ**

**-ఈ నెలాఖరులోగా ఏకమొత్తంలో చెల్లిస్తేనే వర్తింపు**

**- సెలవు దినాల్లో సైతం పన్ను వసూళ్లు కేంద్రాలు**



**కర్నూలు ప్రతినిధి మార్చి 26 (రిపబ్లిక్ న్యూస్):** భవనాలు, ఖాళీ స్థలాలపై ఉన్న బకాయిలకు మాత్రమే 50% వడ్డీ రాయితీ వర్తిస్తుందని నగరపాలక అదనపు కమిషనర్ ఆర్.జి.వి. క్రిష్ణ స్పష్టం చేశారు. బుధవారం ఆయన నగరపాలక కార్యాలయంలోని పన్ను వసూళ్లు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భవనాలు, ఖాళీ స్థలాలకు సంబంధించి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంతో పాటు, పాత బకాయిలన్నీ ఏక మొత్తంలో చెల్లిస్తేనే 50% వడ్డీ రాయితీ వర్తిస్తుందని తెలిపారు. ఇప్పటికే వడ్డీతో చెల్లించిన బకాయిదారులకు, వచ్చే ఆర్థిక సంవత్సరంలో సర్దుబాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ నెల 31 తో ఆర్థిక సంవత్సరం ముగుస్తుందని, ఆదివారం ఉగాది, సోమవారం రంజాన్ దినాల్లో సైతం పన్ను వసూళ్లు కేంద్రాలు, ప్రత్యేక కౌంటర్లు తెరిచే ఉంటాయన్నారు. ఈ నెలాఖరున రాష్ట్ర వ్యాప్తంగా పన్ను చెల్లింపుదార్ల రద్దీ ఎక్కువగా ఉండొచ్చని, కావున బకాయిదారులు చివరి వరకు వేచి ఉండొద్దని సూచించారు. సత్వరమే పన్నులు చెల్లించి, 50% వడ్డీ రాయితీ పొందాలని అదనపు కమిషనర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో మేనేజర్ యన్.చిన్నరాముడు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు రంజాన్ పర్వదినం పరమ పవిత్రమైనది

## రంజాన్ పర్వదినం సందర్భంగా పేద ముస్లిం మహిళలకు రంజాన్ తోఫా కింద నిత్యవసర వస్తువులను పంపిణీ చేసిన సీనియర్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర శర్మ.

**కర్నూలు ప్రతినిధి మార్చి 26(రిపబ్లిక్ న్యూస్)**
ముస్లిం సోదరులకు రంజాన్ పర్వదినం పరమ పవిత్రమైనదని సీనియర్ గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్ డాక్టర్ శంకర శర్మ అన్నారు. కర్నూల్ నగరంలోని గాయత్రీ ఎస్టేట్ లో ఉన్న శ్రీ గురుదత్త పాలి క్లినిక్ లో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని పేద ముస్లిం మహిళలకు రంజాన్ తోఫా కింద నిత్యవసర వస్తువులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ పర్వదినం ఇస్లాం క్యాలెండర్లో 9వ నెలలో వస్తుందని తెలిపారు. ఇదే మాసంలో మహమ్మద్ ప్రవక్తకు భగవంతుడు తెలియజేశారని, ఈ మాసం నుండి మహమ్మద్ ప్రవక్త ఖు రాన్ బోధించడం ప్రారంభించారని చెప్పారు రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు ఉపవాస ఉండటం వలన వారికి శరీరంపై, మనసుపై నియంత్రణ కలుగుతుందని ,అలాగే



ఆధ్యాత్మిక నియంత్రణ కూడా కలుగుతుందని చెప్పారు. రంజాన్ పర్వదినం రోజు పండుగను సంతోషంగా జరుపుకోవాలని కర్నూలు నగరంలోని పేద ముస్లిం మహిళలకు తాను నిత్యవసర వస్తువులను పంపిణీ చేసినట్లు తెలియజేశారు .ప్రపంచంలోని ప్రతి ముస్లిం సోదరుడు సోదరీమణులు రంజాన్ పర్వదిరాన్ని ఘనంగా జరుపుకుంటారని తెలియజేశారు .ఈ మాసంలో చేసే దాన, ధర్మాల వల్ల వారికి అంతా మంచి జరుగుతుందని తెలిపారు. ఎన్నో మతాలు భిన్న సంస్కృతులకు మన దేశం నిలయమని, ప్రపంచంలో ఏ దేశంలో ఇలాంటి వైవిధ్యం లేదని చెప్పారు .చాలా దేశాల్లో కొన్ని వైవిధ్యాలు ఉంటాయని కానీ మనదేశంలో మాత్రం అందుకు భిన్నంగా వైవిధ్య ం ఉందన్నారు. మనదేశంలో హిందువులు, ముస్లిం లు, క్రైస్తవులు ఏ సామాజిక వర్గమైన ఎవరి ప్రత్యేకత వారికీ ఉందని, ఎవరిని ఎవరు తక్కువ చేసి చూడవలసిన అవసరం లేదని చెప్పారు అన్ని సామాజిక వర్గాల ప్రజలు కలిసి మెలిసి ముందుకు సాగితే ప్రపంచంలో మన దేశం నంబర్ వన్ దేశము గా నిలుస్తుందని సీనియర్ గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ తెలిపారు.

# రాజా టాకీస్ యజమాన్యం మల్లికార్జున గౌడ్, మహేష్ గౌడు శేషన్న గౌడ్ అభినందనలు

### డోన్ తాలూకా వినియోగదారుల రక్షణ సంఘం అధ్యక్షులు ఏఈ నాగరాజు




**డోను ప్రతినిధి మార్చి 26(రిపబ్లిక్ న్యూస్):** బుధవారం రోజు పత్రిక విలేకరుల సమావేశంలో ఏఈ నాగరాజు మాట్లాడుతూ వినియోగదారుడు కుటుంబ సమస్యల వలన ఆర్థిక సమస్యల వలన మానసిక సమస్యల వలన మానసిక ఆందోళనకు గురవుతూ సతమతమవుతున్న ఈ తరుణంలో రాజా టాకీస్ యజమాన్యం చావా చలనచిత్రమును ఉచితముగా మూడు రోజులపాటు అందిస్తూ వినియోగదారునికి మానసిక ఆనందాన్ని కలిగిస్తున్న యాజమాన్యానికి అభినందనలు తెలియజేస్తూ భవిష్యత్తులో సైన్సుపరమైన విజ్ఞాన పరమైన సామాజికపరమైన చిత్రాలను కూడా వినియోగదారులకు అందించాలని అదేవిధంగా రాజా టాకీస్ యాజమాన్యాన్ని ఆదర్శంగా తీసుకుని జిల్లాలో మిగతా టాకీసులు వారు కూడా ఉచిత చలనచిత్రాలను వినియోగదారులకు అందించాలని ఈ సందర్భంగా ఏఈ నాగరాజు తెలియజేశారు

# పెంచిన ఇంటి పన్నులు రద్దు చేయకపోతే మరో ఇంటి పన్నుల పోరాటం చేస్తాం.

## సిపిఎం నాయకుల హెచ్చరిక

**కర్నూలు ప్రతినిధి మార్చి 26 (రిపబ్లిక్ న్యూస్)**
నగర కార్పొరేషన్ అధికారులు పెంచిన ఇంటి పనులు తగ్గించకపోతే గతంలో కల్లూరు కాలనీలో ఇంటి పన్నులు పెంచినప్పుడు చేసిన పద్ధతుల్లో పెంచిన ఇంటి పనులకు వ్యతిరేకంగా సుదీర్ఘ పోరాటం చేస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి నిర్మల, రాముడు హెచ్చరించారు. ఈరోజు స్థానిక కర్నూలు నగరపాలక సంస్థ కార్యాలయం ముందు పెంచిన ఇంటికి తగ్గించాలని విస్తరించిన కాలనీలో త్రాగునీటి సౌకర్యం కల్పించాలని రద్దయిన క్యాప్ ఆటోలను తిరిగి పునరుద్ధరించాలని మరో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మాణం చేపట్టాలని కోరుతూ సిపిఎం పార్టీ ధర్నా కార్యక్రమాన్ని చేపట్టింది. సిపిఎం పార్టీ ఓల్డ్ సిటీ కార్యదర్శి ఎం రాజశేఖర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ సిపిఎం పార్టీ మార్చి 8వ తేదీ నుండి ప్రజా చైతన్య యాత్ర పేరుతో నగరంలో వివిధ వార్డుల్లో పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకోవడం జరిగిందని మా దృష్టికి వచ్చిన సమస్యలు మున్సిపల్ అధికారులు తక్షణమే పరిష్కారం చేయాలని తెలిపారు. నగరంలో మున్సిపల్ కార్యాలయానికి ఎదురుగా ఉన్న ఎన్ ఆర్ పేట కొత్తపేట ప్రకాష్ నగర్ లాంటి ప్రాంతాలతో పాటు కొత్తగా విస్తరించిన కాలనీలో నీటి సమస్య చాలా తీవ్రంగా ఉందని, మున్సిపల్ అధికారులు పన్నులు వసూలు చేయడానికి పెట్టే పెట్టే శ్రద్ధలో సగభాగం త్రాగునీటి సౌకర్యం కోసం కేటాయిస్తే కర్నూలు నగరంలో త్రాగునీటి సమస్య పరిష్కారం అవుతుందని వారు విమర్శించారు. 2009లో ఆరోజు ఉన్న జనాభాకు తగ్గట్టుగా నిర్మించిన సమ్మర్ స్టోరేస్ ట్యాంకు మినహా ఆ తర్వాత మరో సంవత్సర స్టాంప్ నిర్మాణం చేపట్టాలని ఒత్తిడి వచ్చిన మున్సిపల్ అధికారులు రెండవ సంవత్సర స్టాంప్ నిర్మాణం చేపట్టలేదని వారు తెలియజేశారు. జనాభా పెరుగుతుంది దానికి తగ్గట్టుగా పైప్లైన్ మార్చాలని కనీస జ్ఞానం కూడా మున్సిపల్ అధికారులకు లేదని విమర్శించారు. అధికారంలో



కూర్చున్న తెలుగుదేశం కూటమి ప్రభుత్వం జగన్ పరిపాలన చేస్తుందా లేదా కూటమి పరిపాలన చేస్తుందా ప్రజలకు సమాధానం చెప్పాలని తెలియజేశారు. గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మున్సిపల్ పరిధిలో 196 197 198 జీవోలను తీసుకుని వచ్చి ప్రతి సంవత్సరం 15 శాతం ఇంటి పనులు పెంచేలా చేసిందని ఆనాడు ఆ జీవోలను వ్యతిరేకించి, మేము అధికారంలోకి వస్తే తక్షణమే రద్దు చేస్తామన్న చంద్రబాబు ఆ జీఓ లను అలాగే కొనసాగించి ప్రతి సంవత్సరం 15% ప్రజలపై పన్నులు వేసే పద్ధతిని కొనసాగించడం అంటేనే జగన్ ప్రభుత్వానికి టిడిపి కూటమి ప్రభుత్వానికి తేడా లేదని చాలా స్పష్టంగా అర్థం అవుతుంది అని వారు తెలియజేశారు. కూటమి ప్రభుత్వమే పరిపాలన చేస్తుంటే 198 జీవనం తక్షణమే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే నగరంలో పారిశుద్ధ్య కార్మికుల కొరత కారణంగా మురికి కాలువల శుభ్రత నానాటికి తీవ్రమవుతున్నదని రోడ్లమీదకి మురికి నీరు వస్తున్న మున్సిపల్ అధికారులకు పట్టడం లేదని ఉన్న కార్మికుల ప్రియమైన భారం వేసే పద్ధతిని కొనసాగిస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదని వారు తెలిపారు. తక్షణమే పారిశుద్ధ్య కార్మికుల సంఖ్యను పెంచాలని, రద్దు చేసిన క్యాబ్ ఆటో లను తిరిగి పునరుద్ధరించి నగరంలో ఇంటింటికి చెత్త సేకరించి పద్ధతిని కొనసాగించాలని వారు తెలిపారు. టెడుకో ఇండ్లలో నివాసం ఉంటున్న వారికి కన్వెన్షన్ సౌకర్యాలు కల్పించడంలో నగరపాలక సంస్థ వైఫల్యం చెందిందని



వారు విమర్శించారు. కర్నూల్ నగర కార్పొరేషన్ లో ఉన్న పాలకమండలికి ఈ విషయాలు ఏవి పట్టమని ఎక్కడ కమిషన్లు వస్తాయి ఏ రకంగా డబ్బులు సంపాదించాలనే తపన తాపత్రయం తప్ప నగరం ఏర్పు గాని లేదు నగరంలో ఉన్న శాసనసభ్యులకు కానీ ప్రజా సమస్యలు పట్టడం లేదని వారు విమర్శించారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు నగర ప్రజలపై భారం వేయకుండా పెంచిన పనులు తగ్గించాలని జీవో నెంబర్ 198నే రద్దు చేయాలని, మరో సంవత్సర నిర్మాణం కోసం నిధులు కేటాయించి తక్షణమే నిర్మాణాన్ని చేపట్టాలని వారు తెలిపారు. అనంతరం అక్కడికి వచ్చిన అడిషనల్ కమిషనర్ కి వినతిపత్రం ఇచ్చి వివిధ కాలనీలో ఉన్న సమస్యలు పరిష్కారం చేయాలని ఆయన దృష్టికి తీసుకుని వచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర నాయకులు సాయిబాబా సుధాకరప్ప, నరసింహులు విజయ్ షరీఫ్ అబ్దుల్లా రామకృష్ణ నగేష్ అలివేలమ్మ అరుణ తదితరులు పాల్గొన్నారు.

# తాండ్రపాడు నందు గవర్నమెంట్ హై స్కూల్లో ఫోక్స్ యాక్ట్ న్యాయ జ్ఞాన సదస్సు






**కర్నూలు ప్రతినిధి మార్చి 26 (రిపబ్లిక్ న్యూస్):** న్యాయ సేవా అధికార సంస్థ ఈ. తాండ్రపాడు నందు గల గవర్నమెంట్ హై స్కూల్ లో పోక్సో యాక్ట్ పై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అధితిగా టీ. మల్లేశ్వరి, సీనియర్ సివిల్ జడ్జి,కర్నూలు హాజరయ్యారు. జడ్జి మాట్లాడుతు అక్కడి పిల్లలకు పోక్సో యాక్ట్ పై అవగాహన కల్పించారు. లైంగిక నేరాల నుండి రక్షణ చట్టం 2012 ప్రకారం పిల్లల పై లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన శిక్షలు కలవని తెలిపారు. 18 సంవత్సరాల లోపు వయస్సు గల పిల్లలపై లైంగిక వేధింపులకు పాల్పడకుండా ఈ పోక్సో యాక్ట్ ఉపయోగ పడుతుందని తెలిపారు.ఈ పోక్సో కేసుల ను త్వరిత గతిన పరిష్కరించే%శీ%దుకు ప్రత్యేక కోర్ట్ కలదని తెలిపారు. పిల్లలకు ఏదయినా సమస్య వస్తే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్. 1098 కి కాల్ చేసి చెప్పవచ్చు నని తెలిపారు. ఈ సదస్సు లో హెడ్ మాస్టర్ లక్ష్మి శైలజ, టీచర్స్ విజయలక్ష్మి, డేవిడ్ రవి శేఖర్, సునీల్ , సర్పంచ్ బాలపీర పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ అధికారి ఆర్ఐఓ గురవయ్య శెట్టి సస్పెండ్ చేయాలి

**- ఏఐఎస్ఎఫ్ డిమాండ్**

**ఎంక్వయిరీ ల పేరుతో కాలయాపన చేస్తూ ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలకు వత్తాసు పలుకుతున్న ఆర్ఐఓ**

**.ముందస్తు అడ్మిషన్లు పై అధిక ఫీజుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి అని అడిగితే నోటికి వచ్చినట్లు మాట్లాడటం సిగ్గుచేటు.**



**కర్నూలు ప్రతినిధి మార్చి 26 (రిపబ్లిక్ న్యూస్)**అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో కర్నూలు నగరంలో ఉన్నటువంటి ఆర్ ఐ ఓ కార్యాలయం ఎదుట ఏఐఎస్ఎఫ్ నాయకులు నిరసన ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డి.సోమన్న, యస్.షాబీర్ భాషలు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తు అడ్మిషన్ ల తోపాటు అధికంగా ఫీజులు వసులు చేస్తు తప్పుడు ర్యాంకులతో తమ కళాశాల యొక్క ఫ్లెక్సీలు వేస్తూ ప్రచారం చేస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని శాంతియుతంగా వినతి పత్రం ఇవ్వడానికి వెళ్లిన ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డి సోమన్న, యస్. షాబీర్ భాష ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్షులు అభి నాయకులు నాని శ్రీను శశి లా పై నోటికొచ్చినట్టు మాట్లాడినటువంటి జిల్లా ఆర్ ఐ ఓ గురువయ్య శెట్టి ను తక్షణమే సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు ఆర్ ఐ ఓ గా గురువయ్య శెట్టి వచ్చినప్పటి నుంచి జిల్లా ఉన్నటువంటి ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలల ఫీజుల దందా ఎక్కువ అవుతూనే ఉందని కళాశాలలో విద్యార్థుల మరణాలు జరుగుతున్న ఏమాత్రం ఆ కళాశాలల చర్యలు తీసుకోకుండా, వారు ఇచ్చే మామూళ్లకు వత్తాసు పలుకుతూ అక్రమంగా ప్రాక్టికల్స్ లలో కూడా అక్రమ వసూళ్లకు తెర తీసినటువంటి వ్యక్తి ఆర్ ఐ ఓ అని వారు అన్నారు,అదేవిధంగా గురవయ్య శెట్టి గారి ఇంట్లో ఒక విషాదం జరిగినప్పుడు మాకు ఇది జరిగింది అని చెప్పేసి ప్రతి కళాశాల నుంచి కూడా డబ్బులు వసూలు చేసుకున్నటువంటి వ్యక్తి గురవయ్య శెట్టి అని ప్రతి కళాశాలల నుంచి కూడా వసూళ్ల దందాకు పాల్పడుతూ ఇంటర్మీడియట్ విద్యని గాలికి వదిలేసి విద్యార్థుల సమస్యలను పట్టించుకోకుండా అతని ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న ఆర్ఐఓ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ గా డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్షులు,అభి,నాయకులు,నాని, శ్రీను, శశి, పురుషోత్తములు పాల్గొన్నారు.

# శిశుమరణాలను సమర్థవంతంగా నివారించాలి.

**కర్నూలు ప్రతినిధి మార్చి 26 (రిపబ్లిక్ న్యూస్)**
బుధవారం రామాళ్లకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వెల్దుర్తి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో జరుగుచున్న సంచార చికిత్స కార్యక్రమాన్ని జిల్లా నోడల్ అధికారి డాక్టర్. రఘు ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం గర్భిణీలను ఉద్దేశించి మాట్లాడుతూ మాతా శిశు సంరక్షణ కార్డు గురించి అవగాహన కల్పించిన్నారు,మాత శిశుమరణాలను సమర్థవంతంగా నివారించాలంటే గర్భిణిల



వివరాలు ,వారికున్న ఆరోగ్య ఇబ్బందులు,ప్రస్తుతం అందిస్తున్న వైద్యం,ముమ్ముందు తీసుకోవలసిన జాగ్రత్తలు తదితర వివరాలను మాత శిశు సంరక్షణ కార్డు నమోదుచేస్తారు.ఒక మహిళా మొదటి నెల గర్భిణీ అయిన నుంచి 9 వ నెల వరకు ప్రసవం అనంతరం తీసుకోవలసిన జాగ్రత్తలు,అందించిన వైద్యం తదితర వివరాలన్నీ అందులో నమోదు చేస్తారు. మాత శిశు సంరక్షణ కార్డు మాత శిశుమరణాలను పకడ్బందీగా నియంత్రించడంలో ఎంసీపి కార్డు కు ప్రాధాన్యం ఉంటుంది,మొదటి నెల గర్భం దాల్చినప్పటి నుంచి కాన్పు అయ్యే వరకు ఆమె ఆరోగ్య స్థితిగతులు, అందించిన, వైద్యం,అందించాల్సిన వైద్యం,వ్యాధినిరోధకటీకాల వివరాలు,ప్రసవం అయ్యాక శిశువు ఆరోగ్యంగా ఎదగడానికి తీసుకోవలసిన జాగ్రత్తలు తదితర వివరాలు ఆరోగ్య కార్యక్రమాలన్నీ ఈ కార్డులో నమోదు చేస్తారు,దీన్ని పరిశీలించి వైద్యులు ప్రతి నెల వారికి చికిత్సలు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్. భువనతేజ , సామాజిక ఆరోగ్య అధికారి మౌనిక, ఆరోగ్య కార్యకర్త బుచ్చమ్మ, ఆశా కార్యకర్తలు మరియు ప్రాజెక్టనిస్ట్ ఖలీల్ పాల్గొన్నారు.

# బండి ఆత్మకూరులో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

### ప్రతి యేటా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి అభిమానాన్ని చాటుకుంటున్న భారత్ గ్యాస్ ఏజెన్సీ



**బండి ఆత్మకూరు, మార్చి 26, (రిపబ్లిక్ న్యూస్):-** పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని కటోర ఉపవాస దీక్షలతో ప్రతిరోజు ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లిం సోదరులకు మండల కేంద్రం బండి ఆత్మకూరులోనీ భారత్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. బుధవారం సాయంత్రం స్థానిక మర్కస్ మస్జిదులో ఏజెన్సీ నిర్వాహకులు రాజం రెడ్డి మనోహర్ రెడ్డి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి ఆయన కుమారుడు ఋగ్వేద రెడ్డి విందులో పాల్గొని ముస్లిం సోదరులకు స్వయంగా భోజనాలు వడ్డించారు. అయితే ఆయన కుల మతాలకు అతీతంగా ప్రతి ఏడాది రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి ఆయన అభిమానాన్ని చాటుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ప్రజలందరు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, సుఖ సంతోషాలతో జీవించాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

# అర్ధరాత్రి కంగారు పెట్టించిన ఆటో డ్రైవర్

## -కౌన్సిలింగ్ చేసి మందలించిన పోలీసులు -ఊపిరి పీల్చుకున్న కర్నూలు పోలీసులు

**కర్నూలు ప్రతినిధి మార్చి 26 (రిపబ్లిక్ న్యూస్)**

నిన్న రాత్రి 1.45 నిమిషాలకు కర్నూలు కాల్వబుగ్గ - సోమాయాజుల పల్లె మధ్య నా ఆటో ను దోపిడి దోంగలు తీసుకెళ్ళారని కమాండ్ కంట్రోల్ కి ఒక వ్యక్తి కాల్ చేసి సమాచారం ఈ క్రింది విధంగా ఇచ్చారు.నంద్యాల నుండి కర్నూలు వైపు వెళ్తుంటే ఇద్దరు వ్యక్తులు నా ఆటోను ఆపి, నా పై దాడి చేసి గాయపరిచి , నా ఆటో ఎత్తుకెళ్ళారని కాల్వబుగ్గ సమీపంలో 2 కిలోమీటర్ల దూరంలో ఉన్న నయారా పెట్రోల్ బంక్ లో కి వచ్చి కర్నూలు పోలీసులకు ఫోన్ చేసి సమాచారం అందించడంతో కర్నూలు కమాండ్ కంట్రోల్ నుండి కర్నూలు పోలీసులు అప్రమత్తం అయ్యారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు కర్నూలు డిఎస్పీ జె. బాబు ప్రసాద్ ఆధ్వర్యంలో కర్నూలు సబ్ డివిజన్ పోలీసులను అప్రమత్తం చేశారు. చెక్ పోస్టులు, కర్నూలు సరిహద్దు ప్రాంతాలలో అర్ధరాత్రి తనిఖీలు నిర్వహించారు.



కర్నూలు డిఎస్పీ జె. బాబు ప్రసాద్ ఓర్వకల్లు కు అర్ధరాత్రి వెళ్ళి చూడడం జరిగింది. కాల్వబుగ్గ దగ్గరకు వెళ్ళి సంఘటన జరిగిన ప్రాంతానికి వెళ్ళి చూస్తే ఆటో లోయ లో పడింది. ఆటో




డ్రైవర్ కు బాగా గాయాలు అయ్యాయి .

పోలీసుల విచారణలో ఈ ఆటో డ్రైవర్ పేరు మనోజ్ (32) కు , మిర్యాల గూడ, నల్గొండ జిల్లా కు చెందిన వ్యక్తి. అతను జమ్ములమడుగు చెందిన ఆమె ను పెళ్ళి చేసుకున్నాడు. భార్య గొడవ పడి జమ్ముల మడుగు కు వాళ్ళ ఇంటికి వెళ్ళింది.

ఆటో డ్రైవర్ తన భార్య కోసం నల్గొండ జిల్లా , మిర్యాల గూడ నుండి ఒక వారం రోజుల నుండి ఆటో నడుపుకుంటూ జమ్ముల మడుగు కు బయలు దేరాడు. జమ్ములమడుగు



వెళ్ళి తిరుగు ప్రయాణంలో నంద్యాల నుండి రాత్రి 11 కు బయలు దేరి కర్నూలు కు వచ్చే సమయంలో ఓర్వకల్లు పోలీసుస్టేషన్ పరిధిలోని కాల్వబుగ్గ దగ్గర లోయ లో ఆటో పడి ఈ సంఘటన జరిగింది. ఆటో దొంగలించారనేది నన్నూరు టోల్ గేట్ దగ్గర వెళ్ళి సిసి కెమెరాలను తనిఖీలు చేస్తే ఆటో నే వెళ్ళలేదని తెలిసింది.

ఆటో డ్రైవర్ ను బాగా విచారిస్తే మద్యం తాగిన మత్తులో నేను ఏమి మాట్లాడానో తెలియడం లేదని, బ్రెయిన్ సరిగా పని చేయలేదని తెలిపాడు.

ఆటో డ్రైవర్ ను కర్నూలు పోలీసులు మందలించి కౌన్సిలింగ్ చేసి పంపించారు. లోయలో పడిన ఆటో ను జెసిబితో తీయించారు.

# రహదారి భద్రత నిబంధనలు, హెల్మెట్ పై ప్రజలకు అవగాహన

## అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న... పోలీసులు, విద్యార్థులు.





**కర్నూలు ప్రతినిధి మార్చి 26 (రిపబ్లిక్ న్యూస్)**

కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్ గారి పర్యవేక్షణలో కర్నూలు ట్రాఫిక్ సిఐ మన్సురుద్దీన్ గారు వైపర్ బి ఫార్మసి మరియు నారాయణ ఇంగ్లీషు మీడియం స్కూల్ కు చెందిన మొత్తం 50 మంది విద్యార్థులచే



రహదారి భద్రత నిబంధనలు మరియు హెల్మెట్ వినియోగం ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్యమైన రద్దీ ప్రాంతమైన కర్నూలు , రాజ్ విహార్ లో రహదారి భద్రత నిబంధనల పై , హెల్మెట్ వినియోగం పై కర్నూలు ట్రాఫిక్ పోలీసులు, విద్యార్థులు కలిసి వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఆర్ ఎస్సై హుస్సేన్, ట్రాఫిక్ పోలీసులు, విద్యార్థులు పాల్గొన్నారు.ది

# కార్మిక హక్కుల సాధనకై ఉద్యమిద్దాం

## ఎస్.మునేప్ప ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి

**ఎమ్మిగనూరు:: ప్రతినిధి మార్చి 26 (రిపబ్లిక్ న్యూస్)**



ఎమ్మిగనూరు, పట్టణంలో కార్మిక హక్కుల సాధన కోసం కార్మికుల ఉద్యమించాలని,కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేకంగా తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్ మునెప్ప తెలిపారు. అనంతరం ఎమ్మిగనూర్ సిపిఐ కార్యాలయం లెనిన్ భవనందు ఏఐటీయూసీ కార్మిక సంఘాల అధ్యక్ష కార్యదర్శుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ఏఐటీయూసీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్ మునెప్ప మాట్లాడుతూ మే డే కు చరిత్రలో ఎంతో ప్రాధన్యత ఉంది,వేలాది మంది అమెరికా కార్మికులు 1886 మే 1న చికాగో నగరంలో హే మార్కెట్ వద్ద పనిగంటలు తగ్గించాలని పని భద్రత కావాలని డిమాండ్ చేస్తు అమెరికా పెట్టుబడి దారి ప్రభుత్వాన్నికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించి, ఆ పోరాటంలో అనేకమంది కార్మికుల ప్రాణ త్యాగాల ద్వారా సాధించుకోవడం జరిగిందని వారు గుర్తు చేశారు. నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక హక్కుల హరిస్తూ పరిపాలన కొనసాగిస్తున్నారని, ముఖ్యంగా విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటుపరం చేయడాన్ని తక్షణమే విరమించాలి, ప్రభుత్వ రంగాల సంస్థ బ్యాంక్ ఎల్ఐసి, బిఎస్ఎన్ఎల్, రైల్వే మార్గం పోస్టల్ డిపార్ట్మెంట్ తదితర ప్రభుత్వ రంగాల్లో సంస్థలను ప్రైవేటుపరం చేయడం ఆపాలి హమలీ ఆటో కార్మికుల ప్రభుత్వ ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి వారికి నెలకు 3000 పింఛన్ ఇవ్వాలి. భవన నిర్మాణం సంక్షేమ చట్టాన్ని పునరుద్దరించాలి ఇసుక ఉచితంగా సరఫరా చేయాలి ప్రభుత్వ రంగాల్లో పనిచేస్తున్న ప్రతి కార్మికునికి ప్రతినెల ఒకటో తేదీ జీతాలు చెల్లించాలి పాత పింఛన్ విధానాన్ని పునరుద్దరించాలి మున్సిపల్ పరిధిలో పనిచేసిన చనిపోయిన కార్మికులు కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలి విద్యుత్ మీటర్ రిడర్స్ కు ఉద్యోగ భద్రత కల్పించాలి కనీస వేతనాలు అమలు చేయాలి ఈ సమావేశంలో ఏఐటీయూసీ తాలూకా అధ్యక్ష కార్యదర్శులు వీరేష్, తిమ్మగురుడు పట్టణ కార్యదర్శి విజేంద్ర, సుంకన్న, శివకృష్ణ, వీరాంజనేయులు, కాజా, వీరేష్,వీరేంద్ర,ఈరన్న, నర్సింలు, రాజా, శేఖర్, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

# ఆధారాలతో మరింత లోతుగా దర్యాప్తు

**పాస్టర్ పగడాల ప్రవీణ్ కుమార్ మృతి... కేసు వివరాలు వెల్లడించిన ఎస్పీ**

**హైదరాబాద్‌కు చెందిన ప్రవీణ్ మృతదేహాన్ని కొంతమూరు వద్ద గుర్తించినట్లు వెల్లడి**

**అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసినట్లు వెల్లడి**

**పోస్టుమార్టాన్ని వీడియో రికార్డింగ్ చేశామన్న ఎస్పీ నరసింహ కిషోర్**

**సోమవారం రాత్రి ప్రమాదం జరిగినట్లు గుర్తించామన్న ఎస్పీ**

రాజమహేంద్రవరం మార్చి 26( రిపబ్లిక్ న్యూస్) పాస్టర్ పగడాల ప్రవీణ్ కుమార్ మృతికి సంబంధించిన వివరాలను తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ మీడియాకు వెల్లడించారు. హైదరాబాద్ తిరుమలగిరి సమీపంలోని ఎస్‌బీహెచ్ కాలనీకి చెందిన పాస్టర్ ప్రవీణ్ కుమార్ మృతదేహాన్ని రాజమహేంద్రవరం శివారు కొంతమూరు వద్ద రోడ్డు పక్కన నిన్న ఉదయం స్థానికులు గుర్తించారు. ప్రవీణ్



రోడ్డు ప్రమాదంలో చనిపోలేదని, ఆయనను హత్య చేశారని పాస్టర్లు ఆందోళనకు దిగారు.ప్రభుత్వం స్పందించి విచారణకు ఆదేశించింది. ఈ క్రమంలో ఎస్పీ నరసింహ కిషోర్ ఈ కేసు వివరాలను వెల్లడించారు. రోడ్డు పక్కన మృతదేహం పడి ఉందని పోలీసులకు స్థానికులు సమాచారం అందించినట్లు తెలిపారు. మృతదేహం పక్కనే సెల్‌ఫోన్ గుర్తించారు. ఆయన ఫోన్ నుండి చివరి కాల్ రామ్మోహన్ ఆర్జేవైకి వెళ్లినట్లు గుర్తించారు. రామ్మోహన్‌కు ఫోన్ చేయగా వచ్చి మృతదేహాన్ని చూసి, పగడాల ప్రవీణ్ కుమార్‌దిగా గుర్తించారు.ప్రవీణ్ హైదరాబాద్‌లో ఉంటున్న విషయం తెలిసి, అక్కడ ఉంటున్న కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. ప్రవీణ్ బావమరిది నిన్న వచ్చి అనుమానాస్పద మృతిగా ఫిర్యాదు చేయడంతో ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు తెలిపారు. ఘటనా స్థలంలో డాగ్ స్క్వాడ్, క్లూస్ టీంతో ఆధారాలను సేకరించినట్లు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్‌తో విచారణ జరిపించాలని నిర్ణయించినట్లు తెలిపారు.డాక్టర్ల బృందంతో పోస్టుమార్టం చేయించామని, ఈ ప్రక్రియ మొత్తాన్ని వీడియో రికార్డింగ్ చేయించామని వెల్లడించారు. కొవ్వూరు టోల్ గేట్ సమీపంలో ప్రవీణ్ ద్విచక్రవాహనంపై వెళుతున్నట్లు గుర్తించామని ఎస్పీ తెలిపారు. సోమవారం రాత్రి గం. 11.43 నిమిషాలకు రోడ్డు ప్రమాదం జరిగినట్లు సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా గుర్తించామని తెలిపారు. సేకరించిన ఆధారాలతో మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.విచారణ కోసం ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ కేసుకు సంబంధించి ఎవరి దగ్గరైనా ఆధారాలు ఉంటే ఇవ్వాలని సూచించారు. పోస్టుమార్టం అనంతరం నిరసన తెలుపుతున్న వారిని ఒప్పించి మృతదేహాన్ని హైదరాబాద్‌కు పంపించామని వెల్లడించారు.

# దీపం-2 పథకాన్ని సద్వినియోగం చేసుకోండి : నాదెండ్ల

అమరావతి, మార్చి 26( రిపబ్లిక్ న్యూస్)

పేదల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. దీపం-2 పథకంలో భాగంగా తొలి ఉచిత గ్యాస్ సిలిండర్ మార్చి 31 వరకే అవకాశం ఉందని ఇప్పటి వరకు పొందని వారు వెంటనే బుక్ చేసుకోవాలని ఆహార పౌరసరఫరాల, వినియోగదారుల నాదెండ్ల మనోహర్ సూచించారు. ప్రతి పేద ఆడబిడ్డకు ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలెండర్లు ఇస్తామన్న హామీ మేరకు కూటమి ప్రభుత్వం సరఫరా చేస్తోందన్నారు. ఇప్పటి వరకు 98 లక్షల మంది తొలి ఉచిత గ్యాస్ సిలిండర్స్ వినియోగించుకున్నారని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. ఏపీలో సూపర్ సిక్స్ హామీని కూటమి సర్కార్ నిలబెట్టుకుంటోందన్నారు. ఉచిత సిలిం డర్ కావాల్సిన వారు సాధారణ పద్ధతిలో ముందుగా సొమ్ము చెల్లించవలసి ఉంటుందన్నారు. పట్టణ ప్రాంతాల్లో బుక్ చేసిన 24 గంటల లోపు.. గ్రామీణ ప్రాంతాల్లో అయితే 48 గంటల లోపు గ్యాస్ డెలివరీ చేస్తారని మంత్రి నాదేండ్ల అన్నారు. ఆ తర్వాత సిలెండర్ డెలివరీ అయిన 48 గంటల్లోపు చెల్లించిన పూర్తి సొమ్మును లబ్దిదారుల ఖాతాల్లో తిరిగి జమ అవుతుందన్నారు. ఒక సంవత్సరంలో 3 గ్యాస్ సిలిండర్లు ఇలా ఉచితంగా పంపిణీ చేస్తామన్నారు. అయితే వీటిని ఒకేసారి కాకుండా నాలుగు నెలలకు ఒకసారి బుక్ చేసుకునే అవకాశం కూడా ఉందని మంత్రి చెప్పారు.



# విధులు బహిష్కరించిన న్యాయవాధులు

**కర్నూలు ప్రతినిధి మార్చి 26 (రిపబ్లికు న్యూస్)**




హైకోర్టు న్యాయవాదిపై కర్నూలు మూడవ పట్టణ పోలీసులు నమోదు చేసిన కేసుకు వ్యతిరేకంగా కర్నూలు న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించారు. కర్నూలు జిల్లాకు చెందిన హైకోర్టు న్యాయవాది వి.మహేంద్రనాథ్ రెడ్డి తన బంధువుల ఇంట్లో ఉండగా పోలీసులు స్టేషన్ కు రమ్మని చెప్పారని... ఎందుకు స్టేషన్ కు రావాలని ప్రశ్నించడంతో అక్రమ కేసులు పెట్టారని ఆయన మీడియాకు తెలిపారు. దీంతో ఈ అక్రమ కేసును నిరసిస్తూ జిల్లా కోర్టు ఆవరణలో పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రశ్నిస్తే కేసులు ఎలా పెడుతారని ఈవిషయంపై ప్రైవేటు కేసు వేశామన్నారు. కోర్టు సైతం ఈఘటనపై పోలీసుల తీరును తప్పు పట్టిందని న్యాయవాదులు తెలిపారు. న్యాయవాది పై పెట్టిన అక్రమ కేసును తీసివేయాలని వారు డిమాండ్ చేశారు. ఎస్.ఐ, సీ.ఐ న్యాయవాదికి క్షమాపనలు చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో న్యాయవాదులు వెంకటస్వామి, మరళిమోహన్, నాగముణి, ఖాద్రీ, సువర్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అప్సర హత్య కేసులో కోర్టు సంచలన తీర్పు

**అప్సర అనే యువతిని అత్యంత దారుణంగా హతమార్చిన పూజారి సాయికృష్ణ**

**హైదరాబాద్ సరూర్‌నగర్ పరిధిలో 2023 జూన్ 3న ఘటన**

**ఇరువైపులా వాదనలు విన్న రంగారెడ్డి కోర్టు**

**నిందితుడు సాయికృష్ణకు జీవితఖైదు విధిస్తూ తీర్పు**

హైదరాబాద్ : సరూర్‌నగర్ పరిధిలో జరిగిన అప్సర హత్య కేసులో రంగారెడ్డి కోర్టు సంచలన తీర్పునిచ్చింది. పెళ్లి చేసుకుంటానని నమ్మించి అప్సర (30) అనే యువతిని అత్యంత దారుణంగా హతమార్చిన పూజారి వెంకట సాయికృష్ణకు జీవిత ఖైదు విధించింది. ఇరువైపులా వాదనలు విన్న రంగారెడ్డి కోర్టు ఈ మేరకు బుధవారం నాడు



తీర్పును వెల్లడించింది.

**అసలేం జరిగిందంటే...**

పూజారి సాయికృష్ణ పని చేసే ఆలయానికి వచ్చే క్రమంలో అప్సరకు అతడితో ఏర్పడిన పరిచయం ప్రేమగా మారింది. ఆ తర్వాత ఇద్దరు శారీరకంగా దగ్గరయ్యారు. దీంతో తనను పెళ్లి చేసుకోవాలని అప్సర తరచూ సాయికృష్ణపై ఒత్తిడి తీసుకురావటం మొదలుపెట్టింది. అప్పటికే పెళ్లయి పిల్లలు ఉన్న సాయికృష్ణ ఆమెను ఎలాగైనా వదిలించుకోవాలని నిర్ణయించుకున్నాడు. పథకం ప్రకారం 2023 జూన్ 3న కోయంబత్తూరుకు వెళ్దామని చెప్పి అప్సరను కారులో తీసుకెళ్లాడు. రాత్రి 11 గంటల సమయంలో శంషాబాద్ మండలంలోని సుల్తాన్‌పల్లి శివారులోని గోశాల వైపు సీసీ కెమెరాలు లేని ప్రదేశానికి తీసుకెళ్లాడు. కారులోనే గాఢనిద్రలో ఉన్న అప్సర ముఖంపై ప్లాస్టిక్ కవర్‌తో కప్పి ఊపిరి ఆడకుండా చేసి చంపాలని చూశాడు. కానీ, ఆమె ప్రతిఘటించడంతో తన వెంట తెచ్చుకున్న బెల్లం కొట్టే రాయితో తలపై కొట్టడంతో అక్కడిక్కడే చనిపోయింది.

ఆ తర్వాత అప్సర మృతదేహాన్ని సరూర్‌నగర్ ఎమ్మార్వో కార్యాలయం వెనుక ఉన్న డ్రైనేజీ మ్యాన్‌హోల్‌లో పడేశాడు. కూతురు కనిపించకపోవడంతో అప్సర తల్లి అరుణ... సాయికృష్ణతో కలిసి శంషాబాద్ ఆర్‌జీఐఏ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. కానీ, సాయికృష్ణ వ్యవహారశైలిపై అనుమానంతో పోలీసులు అతడిని అదుపులోకి తీసుకుని విచారించారు. దాంతో నేరాన్ని అంగీకరించాడు. ఈ నేపథ్యంలో ఈ కేసుపై విచారణ జరిపిన రంగారెడ్డి జిల్లా కోర్టు ఈరోజు నిందితుడు సాయికృష్ణకు జీవిత ఖైదు విధిస్తూ తీర్పునిచ్చింది.

# విద్యార్థుల ఆత్మహత్యల నివారణకు చర్యలు అవసరం

## కొత్తూరు సత్యం




**కర్నూలు ప్రతినిధి మార్చి 26 (రిపబ్లిక్ న్యూస్)**

భారతదేశంలో విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోవడం సరికాదని అందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని జనతా ఫౌండేషన్ వ్యవస్థాపకులు కొత్తూరు సత్యనారాయణ గుప్తా కోరారు . బుధవారం విలేకరులతో మాట్లాడుతూ విద్యార్థులు మానసిక ఒత్తిళ్లకు గురై తాము అనుకున్న లక్ష్యాన్ని సాధించలేమన్న భావనతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రతి జిల్లాలో టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని, దీనివల్ల విద్యార్థుల ఆత్మహత్యలకు చేసుకోవాలన్న ఆలోచన ఉండకుండా ఉపయోగపడుతుందన్నారు. పాఠశాలలో , కాలేజీల్లో విద్యార్థులకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని ఫలితాలు రేపటి తరానికి బాటగా అవుతుందన్నారు. భారతదేశంలో ఒకవైపు రైతులు ఇంకోవైపు విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోవడం జరుగుతున్నదని ఆయన తెలిపారు. కొంతమంది విద్యార్థుల్లో మానసికంగా కృంగిపోయి తాము ఏమి చేసుకుంటున్నాము ఏమి చేస్తున్నామో అర్థం కాని దుస్థితిలో ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా సంస్థలు కేవలం పాఠాలు బోధించడమే కాకుండా ఆత్మహత్యల నివారణ పట్ల అవగాహన కలిగించే చర్యలు యాజమాన్యాలు కూడా తీసుకోవాలని ఆయన కోరారు. ర్యాంకుల పేరుతో పలు విద్యాసంస్థలు మానసిక ఒత్తిళ్లకు గురిచేసి మానసిక రోగిగా మార్చే విధానాలకు పోవడం మానుకోవాలని, ప్రతి విద్యార్థికి విద్య ఎంతో అవసరమని ఆ విద్యలో మెలకువలు నేర్పిస్తే ఆత్మహత్యలు చేసుకోవాలన్న ఆలోచన కూడా ఉండదన్నారు. వచ్చే విద్యా సంవత్సరంలో ప్రతి జిల్లాలో టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లా యంత్రాంగం జనతా ఫౌండేషన్కు అవకాశం ఇస్తే విద్యార్థుల్లో అవగాహన కలిగించేందుకు ముందు ఉంటామని తెలిపారు.

# జట్టులో చోటు దక్కలేదని తెలిసి ఎంతో బాధపడ్డా

## స్టార్ పేసర్ మహ్మద్ సిరాజ్



2025 ఛాంపియన్స్ ట్రోఫీ జట్టులో చోటు దక్కకపోవడంపై స్టార్ పేసర్ మహ్మద్ సిరాజ్ తొలిసారి స్పందించాడు. జట్టులో చోటు దక్కలేదని తెలిసి ఎంతో బాధ పడినట్లు పేర్కొన్నాడు. అది జీర్ణించుకోవడం చాలా కష్టం అయ్యిందని తెలిపాడు. కెప్టెన్ రోహిత్ శర్మ, మేనేజ్?మెంట్ జట్టుకు ఏది మంచిదో అదే ఆలోచిస్తారని అన్నాడు. మంగళవారం గుజరాత్-పంజాబ్ మ్యాచ్‌కు ముందు సిరాజ్ ఈ కామెంట్స్ చేశాడు. 'ఇంటర్నేషనల్ ప్లేయర్లు అన్ని ఐసీసీ టోర్నమెంట్‌ల్లో ఆడాలని అనుకుంటారు. నేను కూడా అలానే అనుకుంటా. ఛాంపియన్స్ ట్రోఫీకి ఎంపిక కాలేదని తెలిశాక చాలా బాధపడ్డా. అది జీర్ణించుకోలేకపోయాను. కానీ, రోహిత్ భాయ్ జట్టుకు ఏది ఉత్తమమో అదే చేస్తాడు. అతడికి చాలా అనుభవం ఉంది. దుబాయ్ పిచ్‌లపై పేసర్ల ప్రభావం తక్కువగా ఉంటుందని అతడికి తెలుసు. అందుకే కెప్టెన్‌గా స్పిన్నర్లకు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చాడు. ఏదైతే నేం ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచాం. అది సంతోషం' అని సిరాజ్ అన్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీ- ఐపీఎల్ మధ్యలో బ్రేక్ తనకు ప్రాక్టీస్ చేసుకునేందుకు ఉపయోగపడిందని అన్నాడు. 'కొంతకాలంగా నేను బ్రేక్ లేకుండా క్రికెట్ ఆడుతున్నా. అయితే మ్యాచ్‌ల్లో ఆడుతున్నప్పుడు మన తప్పులను తెలుసుకోలేము. అందుకే ఈ బ్రేక్‌ను వాడుకున్నా. ఫిట్‌నెస్, ప్రాక్టీస్‌పై దృష్టి పెట్టాను' అని పేర్కొన్నాడు. అయితే భారత్ తమ మ్యాచ్‌లు ఆడే దుబాయ్ పిచ్‌లు స్పిన్నర్లకు అనుకూలం అని మేనేజ్‌మెంట్ భావించింది. అందుకే ఈ టోర్నీకి జట్టులో ఐదుగురు స్పిన్నర్లకు చోటు కల్పించింది. దీంతో సిరాజ్‌ను పక్కనపెట్టాల్సి వచ్చిందని రోహత్ అప్పుడే క్లారిటీ ఇచ్చాడు. కాగా, 2023 వన్డే, 2024 టీ20 వరల్డ్‌కప్ టోర్నీల్లో మాత్రం సిరాజ్‌కు చోటు దక్కింది.

# సునాయాసంగా..

**కోల్‌కతా బోణీ**

**8 వికెట్లతో రాజస్థాన్ చిత్తు**

**డికాక్ (61 బంతుల్లో 8 ఫోర్లు, 6 సిక్స్‌లతో 97 నాటౌట్)**



క్లిష్టమైన వికెట్‌పై క్వింటన్ డికాక్ (61 బంతుల్లో 8 ఫోర్లు, 6 సిక్స్‌లతో 97 నాటౌట్) సత్తాచాటడంతో.. డిఫెండింగ్ చాంప్ కోల్‌కతా నైట్‌రైడర్స్ ఖాతా తెరిచింది. బుధవారం జరిగిన మ్యాచ్‌లో కోల్‌కతా 8 వికెట్ల తేడాతో రాజస్థాన్ రాయల్స్‌ను చిత్తు చేసింది. తొలుత రాజస్థాన్ 20 ఓవర్లలో 151/9 స్కోరు చేసింది. ధ్రువ్ జురెల్ (33), యశస్వీ జైస్వాల్ (29), రియాన్ పరాగ్ (25) టాప్ స్కోరర్లు. వరుణ్ చక్రవర్తి, మొయిన్ అలీ, హర్షిత్ రాణా, వైభవ్ అరోరా తలో రెండు వికెట్లు పడగొట్టారు. అనంతరం ఛేధనలో కోల్‌కతా 17.3 ఓవర్లలో 2 వికెట్లకు 153 పరుగులు చేసి గెలిచింది. అంగ్‌క్రిష్ రఘువంశీ (22 నాటౌట్) రాణించాడు. డికాక్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది.

ఓపెనర్ డికాక్ తుదికంటా క్రీజులో నిలవడంతో.. మ్యాచ్ పూర్తిగా ఏకపక్షమైంది. రఘువంశీతో కలసి డికాక్ మూడో వికెట్‌కు 83 పరుగులు అజేయ భాగస్వామ్యం నెలకొల్పడంతో.. మరో 15 బంతులు మిగిలుండగానే నైట్‌రైడర్స్ గెలుపు గీత దాటింది. ఛేదనలో డికాక్, మొయిన్ అలీ (5) శుభారంభం అందించారు. ముఖ్యంగా డికాక్ పసలేని రాజస్థాన్ బౌలింగ్‌ను ఆడేసుకొన్నాడు. అయితే, ఏడో ఓవర్‌లో లేని పరుగు కోసం ప్రయత్నించిన అలీ రనౌట్ కావడంతో.. తొలి వికెట్‌కు 41 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. మధ్య ఓవర్లలో కెప్టెన్ రహానె (18)తో కలసి డికాక్ జట్టును ఆదుకొనే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో 10 ఓవర్లకు నైట్‌రైడర్స్ 70/1 స్కోరు చేసింది. కానీ, ఆ తర్వాతి ఓవర్‌లో హసరంగ బౌలింగ్‌లో రహానె క్యాచవుట్ అయినా.. సిక్స్‌తో అర్ధ శతకం పూర్తి చేసుకొన్న డికాక్ దూకుడు పెంచాడు. మరోవైపు రఘువంశీ చక్కని సహకారం అందించడంతో.. సాధించాల్సిన రన్‌రేట్ తగ్గుతూ వచ్చింది. 18 బంతుల్లో 17 పరుగులు కావల్సి ఉండగా.. ఆర్చర్ బౌలింగ్‌లో డికాక్ ఫోర్, రెండు సిక్స్‌లతో మ్యాచ్‌ను ఫినిష్ చేశాడు. కానీ, సెంచరీకి మూడు పరుగుల దూరంలో నిలిచిపోయాడు.

కోల్‌కతా బౌలర్లు క్రమం తప్పకుండా వికెట్లు పడగొట్టడంతో.. తడబడిన రాజస్థాన్ ఓ మాదిరి స్కోరుకే పరిమితమైంది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన రాయల్స్‌కు ఓపెనర్లు జైస్వాల్, సంజూ శాంసన్ (13) నిలకడైన ఆరంభాన్నిచ్చారు. తొలి ఓవర్‌లోనే వీరిద్దరూ చెరో బౌండ్రీతో ఖాతాలు తెరిచారు. ఆ తర్వాతి ఓవర్‌లో జాన్సన్ బౌలింగ్‌లో జైస్వాల్ 4, 6తో దూకుడు పెంచాడు. కానీ, వేగంగా ఆడే ప్రయత్నం చేస్తున్న శాంసన్‌ను అరోరా అవుట్ చేయడంతో.. తొలి వికెట్‌కు 33 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. ఆ తర్వాత వన్‌డౌన్‌లో వచ్చిన కెప్టెన్ పరాగ్, మరో ఓపెనర్ జైస్వాల్‌తో కలసి రెండో వికెట్‌కు 34 పరుగుల భాగస్వామ్యంతో ఆదుకొనే ప్రయత్నం చేశాడు. పరాగ్ మూడు సిక్స్‌లతో జోరు చూపడంతో పవర్‌ప్లేను రాజస్థాన్ 54/1తో ముగించింది. అయితే, మధ్య ఓవర్లలో స్పిన్నర్లు వరుణ్, మొయిన్ ఎంట్రీతో రాజస్థాన్ టపటపా వికెట్లు చేజార్చుకొంది. రెండు పరుగుల తేడాతో పరాగ్, జైస్వాల్ పెవిలియన్ చేరారు. పరాగ్‌ను వరుణ్ అవుట్ చేయగా.. జైస్వాల్‌ను మొయిన్ పెవిలియన్ చేర్చాడు. హసరంగ (4), నితీష్ రాణా (8) కూడా స్వల్ప స్కోర్లకే వెనుదిరిగారు. ఈ దశలో ఆరో వికెట్‌కు 28 పరుగులు జోడించిన జురెల్, శుభమ్ దూబె (9) టీమ్ స్కోరును సెంచరీ మార్క్ దాటించారు. అయితే, దూబేను అరోరా వెనక్కిపంపాడు. డెత్ ఓవర్లలో జురెల్, హెట్‌మయర్ (7)ను హర్షిత్ అవుట్ చేశాడు. కానీ, జోఫ్రా ఆర్చర్ (16) రెండు సిక్స్‌లు బాదడంతో.. టీమ్ స్కోరు కష్టంగా 150 దాటింది.



# డబ్బులుంటే క్రికెట్ మానేస్తా

## గ్లెన్ ఫిలిప్స్ కీలక వ్యాఖ్యలు



పక్షిలా గాల్లోకి ఎగురుతూ క్యాచ్‌లు పట్టడం.. పాదరసంలా కదులుతూ ఫీల్డింగ్ విన్యాసాలు చేయడం అంటే ప్రస్తుత క్రికెట్ లో గుర్తొచ్చే పేరు గ్లెన్ ఫిలిప్స్. అతడు డైవ్‌లు చేస్తూ క్యాచ్‌లు పట్టేస్తుంటే ప్రేక్షకులను మతి పోతుంటుంది. అయితే తాజాగా అతడు తాను క్రికెటర్ కాకపోయి ఉంటే ఏం అయ్యేవాడో వివరించాడు. ఇంకా క్రికెట్ లో రిటైర్మెంట్ అయ్యాక తానేం చేయాలనుకుంటున్నాడో తెలిపాడు. మైదానంలో ఫీల్డింగ్ చేసేటప్పుడు గాల్లోకి ఎగిరి ఎలా అయితే క్యాచులు పట్టడం ఎలా అయితే ఇష్టమో.. నిజజీవితంలోనూ గాల్లోకి ఎగరడమంటే బాగా ఇష్టమని చెప్పాడు ఫిలిప్స్. "గాల్లో ఎగరడం, ప్రయాణించడమంటే చాలా ఇష్టం. ఒకవేళ నేను క్రికెట్ ఆడకపోయి ఉంటే, అలానే ప్రపంచంలోని డబ్బంతా నా దగ్గర ఉంటే, నా జీవితంలో నేను పైలెట్ అయ్యేవాడిని. నా జీవితాన్ని కూడా పైలెట్ తోనే ముగించేవాడిని. నాకు గాల్లో ఉండటమంటే చాలా ఇష్టం." అని అన్నాడు. "పైలట్ గా ఉండటానికి సంబంధించిన విధానాలు, రేడియో కమ్యూనికేషన్స్ సహా అతడి చుట్టు ఉండే వాతావరణం అన్నీ బాగా ఇష్టపడతాను. ముఖ్యంగా విమానాన్ని హ్యాండిల్ చేయడాన్ని బాగా ఆస్వాదిస్తాను. నిజంగా నాకు తెలీదు మరి అది అంటే అంత ఎందుకు ఇష్టమో. నేనే కాదు విమానాన్ని ప్రేమించే వారు ఎవరైనా సరైన కారణం చెప్పలేరు. అయినా విమానంలో ప్రయాణించడం, ఎగరడం అనేది మనుషులు ఎప్పటి నుంచో కోరుకున్న అనుభూతే. కాబట్టి, నేను కూడా దానిని అతీతుడిని ఏమీ కాదని భావిస్తున్నాను. " అని వెల్లడించాడు. తాను క్రికెట్ లో రిటైర్మెంట్ అయ్యే సమయానికి కావాల్సినంత డబ్బు సంపాదించలేకపోతే, పైలెట్ గా మారుతానని చెప్పాడు ఫిలిప్స్. "క్రికెట్ తర్వాత నేను ఏదైనా నచ్చిన పని చేస్తూ ఆనందంగా గడపాలనే కోరిక ఉంది. అందులో పైలెట్ కూడా ఒకటి. అసలు క్రికెట్ తర్వాత కూడా ఏదైనా పని చేయాల్సి వస్తే అది పైలెట్ గా మాత్రమే చేసేందుకు మొదటి ప్రాధాన్యత ఇస్తాను. లేదంటే ఏ పనిపై పై ఆధారపడకుండా పర్వత ప్రాంతాల్లో సమయం గడపగలిగితే అది నాకు అందమైన జీవనం అవుతుంది." అని పేర్కొన్నాడు. ఇకపోతే గాల్లోకి ఎగిరి క్యాచులు పట్టడం తనకు సహజంగా వచ్చిన ప్రతిభ అని చెప్పాడు ఫిలిప్స్. అలానే తాను సాధన చేస్తూ శ్రమిస్తానని కూడా చెప్పాడు.

# ఢిల్లీ హైకోర్టులో 'నాట్కో'కు ఊరట



న్యూఢిల్లీ: హైదరాబాద్ కేంద్రంగా పని చేసే నాట్కో ఫార్మాకు ఢిల్లీ హైకోర్టులో పెద్ద ఊరట లభించింది. అరుదైన వ్యాధుల చికిత్సకు ఉపయోగించే 'రిస్‌డిప్లాన్' అనే పేటెంట్ ఔషధాన్ని ప్రజా ప్రయోజనాల దృష్ట్యా జెనరిక్ రూపంలో తయారు చేసి విక్రయించేందుకు న్యాయమూర్తి జస్టిస్ మినిపుష్కరణ అనుమతించారు. ఈ ఔషధాన్ని ప్రస్తుతం స్విస్ ఫార్మా కంపెనీ రోచే భారత్‌లో మార్కెట్ చేస్తోంది. వెన్నుపూస, మెదడులోని నరాల క్షీణతకు కారణమయ్యే స్పైనల్ మస్కులర్ అట్రోఫీ (ఎస్‌ఎంఏ) అనే అరుదైన వ్యాధి చికిత్సలో ఈ ఔషధాన్ని ఉపయోగిస్తారు. స్విస్ కంపెనీ ప్రస్తుతం ఈ ఔషధంతో కూడిన ఒక్కో సీసాను రూ.6 లక్షల చొప్పున విక్రయిస్తోంది. ఇరవై కిలోల కంటే ఎక్కువ బరువు ఉన్న ఒక్కో ఎస్‌ఎంఏ రోగికి ఈ సీసాలోని ఔషధం 12 రోజులకు మాత్రమే సరిపోతుంది. అంటే సంవత్సరానికి 30 సీసాల చొప్పున ఏటా రూ.1.8 కోట్లు కేవలం ఈ ఔషధం కొనుగోలుకే సరిపోతుంది. దీంతో విస్తృత ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని నాట్కో ఫార్మా జెనరిక్ రూపంలో చౌకగా ఈ ఔషధాన్ని తయారు చేసేందుకు అనుమతిస్తున్నట్టు న్యాయమూర్తి ప్రకటించారు.


# బ్యాంకుల్లోని అన్-క్లెయిమ్డ్ డిపాజిట్లు రూ.78,000 కోట్ల పైమాటే..




న్యూఢిల్లీ: దేశంలోని బ్యాంకుల్లో అన్-క్లెయిమ్డ్ డిపాజిట్లు రూ.78,213 కోట్లు దాటాయని పరిశ్రమ వర్గాలు వెల్లడించాయి. ఆర్‌బీఐ కొత్త మార్గదర్శకాలకు అనుగుణంగా బ్యాంకులు ఈ డిపాజిట్లను క్లెయిమ్ చేసుకునేందుకు సులభతర విధానాన్ని వచ్చే నెల నుంచి ప్రవేశపెట్టనున్నాయి. ఆర్‌బీఐ మార్గదర్శకాల ప్రకారం.. బ్యాంకులు తమ వెబ్‌సైట్‌లో అన్-క్లెయిమ్డ్ డిపాజిట్ల వివరాలను ఖాతదారుల వివరాలు, పబ్లిక్ సెర్చ్ ఫీచర్‌తో సహా ప్రదర్శించాల్సి ఉంటుంది. ఖాతాదారు లేదా నామినీ డిపాజిట్‌ను తిరిగి తీసుకునేందుకు స్టాండర్డ్ అప్లికేషన్‌తో పాటు డిక్లరేషన్ ఫామ్స్‌ను, సమర్పించాల్సిన డాక్యుమెంట్ల వివరాలను కూడా వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచాలి. డిపాజిట్ సొమ్మును క్లెయిమ్ చేసుకునే దరఖాస్తుదారు తన పేరు, మొబైల్ నంబరు, చిరునామా వంటి వివరాలను అప్లికేషన్‌లో పొందుపర్చాల్సి ఉంటుంది. అనంతరం, సంబంధిత బ్యాంకు శాఖ దరఖాస్తును తనిఖీ చేసి, సొమ్మును సెటిల్ చేస్తుందని ప్రభుత్వ రంగ బ్యాంక్ ఉన్నతోద్యోగి ఒకరు వెల్లడించారు. అన్‌లైన్ ద్వారా అన్-క్లెయిమ్డ్ డిపాజిట్ల రికవరీ విధానం వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి పూర్తి స్థాయిలో అందుబాటులోకి రానుందని ఉన్నతాధికారి పేర్కొన్నారు. ప్రస్తుతం అన్-క్లెయిమ్డ్ డిపాజిట్లను ఆర్‌బీఐకి చెందిన ఉద్గమ్ పోర్టల్‌లో చెక్ చేసుకోవచ్చు. అనంతరం సంబంధిత బ్యాంక్ బ్రాంచ్‌ను సంప్రదించి సొమ్మును క్లెయిమ్ చేసుకోవచ్చు.రూ.45,000 కోట్లు ప్రత్యేక ఫండ్‌కు బదిలీ: ప్రభుత్వ రంగ బ్యాంకులు 2019-20 నుంచి 2024-25 (గత ఏడాది డిసెంబరు 31 వరకు) మధ్య కాలంలో రూ.45,000 కోట్లకు పైగా అన్-క్లెయిమ్డ్ డిపాజిట్లను ఆర్‌బీఐ నిర్వహణలోని డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్‌నెస్ (డీఈఏ) ఫండ్‌కు బదిలీ చేశాయి. కేంద్ర ఆర్థిక శాఖ స్వయంగా ఈ విషయాన్ని లోక్‌సభకు వెల్లడించింది. సేవింగ్, కరెంట్ ఖాతాల్లో 10 ఏళ్లపాటుగా క్రియారహితంగా ఉన్న సొమ్మును లేదా కాలపరిమితి ముగిసి 10 ఏళ్లయిన టర్మ్ డిపాజిట్లను బ్యాంక్‌లు అన్-క్లెయిమ్డ్ డిపాజిట్లుగా వర్గీకరిస్తాయి.

# గోల్డ్ మానిటైజేషన్ స్కీమ్‌కు కేంద్రం స్వస్తి

## బ్యాంకులు కొనసాగించవచ్చని ఆర్థిక శాఖ స్పష్టీకరణ




న్యూఢిల్లీ: మారుతున్న మార్కెట్ పరిస్థితుల దృష్ట్యా బుధవారం నుంచి గోల్డ్ మానిటైజేషన్ స్కీమ్ (జీఎంఎస)ను నిలిపివేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించుకుంది. బ్యాంకులు మాత్రం 1-3 ఏళ్ల కాలపరిమితితో కూడిన స్వల్పకాలిక గోల్డ్ డిపాజిట్ పథకాలను కొనసాగించవచ్చని మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో కేంద్ర ఆర్థిక శాఖ స్పష్టం చేసింది. గత ఏడాది నవంబరు వరకు జీఎంఎస్ ద్వారా 31,164 కిలోల బంగారం సమీకరణ జరిగింది.



# మెగాస్టార్ 'శంకర్ వరప్రసాద్'?

## దర్శకుడు అనిల్ రావిపూడి అప్‌డేట్

మెగాస్టార్ చిరంజీవితో సినిమాపై దర్శకుడు అనిల్ రావిపూడి అప్‌డేట్ ఇచ్చారు. ఫైనల్ స్క్రిప్ట్ పూర్తయిందని ట్వీట్ చేశారు. "చిరంజీవి గారికి నా కథలో పాత్ర 'శంకర్ వరప్రసాద్'ని పరిచయం చేశాను. ఆయనకు కథ బాగా నచ్చింది. ఇంకెందుకు లేటు, త్వరలో ముహూర్తంతో చిరునవ్వుల పండగబొమ్మకి శ్రీకారం" అని తన ట్వీట్‌లో అనిల్ రావిపూడి రాసుకొచ్చారు. కాగా, ఉగాదికి ఈ ప్రాజెక్టు పూజా కార్యక్రమాలు జరుపుకోనుందని సమాచారం. ఆ తర్వాత జూన్‌లో రెగ్యులర్ షూట్‌కు వెళ్తుందని తెలుస్తోంది. వచ్చే ఏడాది సంక్రాంతి బరిలో ఈ మూవీ ఉంటుందని ఇప్పటికే మేకర్స్ ప్రకటించారు. ఇక చిరు కూడా యువ దర్శకుడు వశిష్ఠ డైరెక్షన్‌లో చేస్తున్న విశ్వంభర మూవీ షూటింగ్ పూర్తి చేశారు. సో.. తన తర్వాతి ప్రాజెక్టుగా అనిల్ రావిపూడి చిత్రం షూటింగ్‌లో జాయిన్ అవుతారని సమాచారం. అలాగే శ్రీకాంత్ ఓదెలతో కూడా ఒక మూవీ చేయనున్నారు. కాగా, అనిల్ రావిపూడి ఈ ఏడాది సంక్రాంతికి విక్టరీ వెంకటేశ్‌తో 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రంతో భారీ హిట్‌ను తన ఖాతాలో వేసుకున్న విషయం తెలిసిందే. ఈ సినిమా ఏకంగా రూ. 300కోట్లకు పైగా కలెక్షన్లు కొల్లగొట్టడం విశేషం. దీంతో చిరు, అనిల్ కాంబోపై భారీ అంచనాలు నెలకొన్నాయి.

# 'ది ప్యారడైజ్' కౌంట్‌డౌన్ పోస్టర్..

## అదిరిపోయిన నాని రా అండ్ రస్టిక్ లుక్!



'దసరా' తర్వాత హీరో నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న సినిమా 'ది ప్యారడైజ్'. వచ్చే ఏడాది మార్చి 26న ఈ సినిమాను విడుదల చేయనున్నట్లు ఇప్పటికే మేకర్స్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఇవాళ్టితో మూవీ రిలీజ్‌కు సరిగ్గా ఏడాది సమయం ఉన్నందున '365 రోజులు' అంటూ ఓ కొత్త పోస్టర్‌ను హీరో నాని తన 'ఎక్స్' (ట్విట్టర్) ఖాతా ద్వారా అభిమానులతో పంచుకున్నారు. ఈ పోస్టర్‌లో నాని ఒంటిపై చొక్కలేకుండా గన్ పట్టుకుని రగడ్ లుక్‌లో అదిరిపోయారు. ఇక ఇటీవల ఈ చిత్రం నుంచి 'రా స్టేట్‌మెంట్' పేరుతో ఓ వీడియోను విడుదల చేసింది చిత్రం యూనిట్. ఈ టైటిల్ కు తగ్గట్లుగానే ప్రచార చిత్రంలో వినిపించిన డైలాగ్స్, నాని లుక్, గెటప్ అన్నీ ఊరమాస్ గా ఉన్నాయి. ముఖ్యంగా రెండు జడలతో రా అండ్ రస్టిక్ లుక్ లో నాని కనిపించిన తీరు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దీంతో సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. కాగా, ఫుల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమాను రెండు భాగాలుగా విడుదల చేయాలని మేకర్స్ భావిస్తున్నట్లు సమాచారం. అయితే, దీనిపై అధికారికంగా మూవీ టీమ్ ఇప్పటివరకు ఎటువంటి ప్రకటనా చేయలేదు. ఈ సినిమా తెలుగు, హిందీ, తమిళ, మలయాళ, కన్నడ, బెంగాలీ భాషలతో పాటు ఇంగ్లిష్, స్పానిష్ లాంటి విదేశీ భాషల్లోనూ ఒకేసారి రిలీజ్ కానుంది. ఈ పాన్ ఇండియా చిత్రాన్ని ప్రముఖ నిర్మాత సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. తమిళ యువ సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ బాణీలు అందిస్తున్నారు.

# డిజాస్టర్ తరువాత మరో లక్కీ ఛాన్స్

సౌత్‌లో నేషనల్ అవార్డ్ విన్నింగ్ నటిగా గుర్తింపు పొందిన కీర్తి సురేష్‌కు బాలీవుడ్ ఎంట్రీ పెద్ద నిరాశను మిగిల్చింది. అట్లీ దర్శకత్వం వహించిన తమిళ బ్లాక్‌బస్టర్ 'తెరి' ఆధారంగా తెరకెక్కించిన హిందీ చిత్రం బేబీ జాన్. అయితే ఈ సినిమా ద్వారా ఆమె హిందీ పరిశ్రమలోకి అడుగుపెట్టింది. ఇందులో ఆమెకు వన్ ఆఫ్ ది లీడ్ పాత్రే అయినా, సినిమా ఫెయిల్యూర్‌తో పాటు ఆమె నటన కూడా విమర్శలు ఎదుర్కొంది.వరుణ్ ధవన్, జాకీ ష్రాఫ్ లాంటి స్టార్‌లతో కూడిన భారీ బడ్జెట్ మూవీ అయినా, కేవలం రూ.39.28 కోట్లే వసూలు చేయడం అందరికి షాక్ ఇచ్చింది. ఇక దాదాపు రూ.160 కోట్ల బడ్జెట్ ఉన్న ఈ చిత్రానికి భయంకరమైన లాస్ కలిగించింది. ముఖ్యంగా కీర్తి సురేష్ పోషించిన డాక్టర్ మీర వర్మ పాత్ర ప్రేక్షకులలో ఎమోషనల్ కనెక్షన్ రాకపోవడం గమనార్హం. ఆమె నటనపై కూడా విమర్శలు వచ్చాయి. మహానటితో మెప్పించిన ఆమె ఈ సినిమాలో మెరుగ్గా కనిపించలేదన్న అభిప్రాయం స్పష్టంగా వ్యక్తమైంది. ఈ నేపథ్యం చూస్తే, బాలీవుడ్‌లో ఆమె ప్రయాణం ప్రారంభమవకముందే ముగిసినట్టేనా అనే అనుమానాలు కలుగడం సహజం. గతంలో కొంతమంది సౌత్ బ్యూటీలు బాలీవుడ్ లో క్లిక్కయిన కూడా ఎక్కువ కాలం నిలవలేదు. అలాంటిది ఫస్ట్ సినిమాకే 100 కోట్లు నష్టాలు రావడంతో అమ్మడిపై ఎవరు ఫోకస్ చేయరని కథనాలు వచ్చేశాయి. కానీ తాజాగా వస్తున్న ఓ వార్త మాత్రం ఆమె కెరీర్ పై కొత్త ఆసక్తిని రేకెత్తిస్తోంది. బాలీవుడ్ స్టార్ హీరో రణబీర్ కపూర్‌తో కీర్తి కలిసి నటించే అవకాశం ఉందట. ఇది తుది అఫీషియల్ కాకపోయినా, ఇందుకు సంబంధించి బాలీవుడ్ వర్గాల్లో చర్చ సాగుతోందని సమాచారం. రణబీర్ కపూర్ ప్రస్తుతం లవ్ అండ్ వార్, రామాయణం, ధూమ్ 4 వంటి భారీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నా, ఒక కొత్త ఎమోషనల్ లవ్ స్టోరీ కోసం నిర్మాతలు ప్లాన్ చేస్తున్నారని టాక్. ఆ ప్రాజెక్ట్‌కి కీర్తి ఎంపిక కావడం జరిగితే, ఆమెకు బాలీవుడ్‌లో రెండో అవకాశం లభించనుంది. ఈసారి మాత్రం బలమైన స్క్రిప్ట్, మల్టీ లేయర్డ్ పాత్రతో ప్రేక్షకులను ఆకట్టుకునే అవకాశముంది. దక్షిణాదిలో తన ప్రూవన్ స్కిల్స్ ఉన్నప్పటికీ, బాలీవుడ్ ప్రేక్షకులకు కీర్తి సురేష్ నటన సరైన కాన్వాస్‌లో చూపించాల్సిన అవసరం ఉంది. రణబీర్ లాంటి వెర్సటైల్ నటుడితో కలిసి నటించడం ఆమె కెరీర్‌కు మళ్లీ ఊపునిస్తే ఆశ్చర్యం లేదు. ఇక బాలీవుడ్‌లో ఆమె మళ్లీ బౌన్స్ బ్యాక్ అవుతుందో లేదో చూడాలి.





# నవ్వులు పూయిస్తున్న మ్యాడ్ స్క్వేర్ ట్రైలర్

నార్నె నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్ హీరోలుగా నటించిన 'మ్యాడ్' సినిమా ఎంత పెద్ద హిట్ అయిందో అందరికీ తెలిసిందే. ఈ సినిమాకు సీక్వెల్‌గా 'మ్యాడ్ స్క్వేర్' పేరుతో మరో సినిమా వస్తోంది. ఈ సినిమాకు సంబంధించిన ట్రైలర్‌ను చిత్ర బృందం బుధవారం విడుదల చేసింది. కొద్దిరోజుల క్రితం విడుదలైన టీజర్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమా పాటలు సూపర్‌హిట్ అయ్యాయి. తాజాగా విడుదలైన ట్రైలర్ కూడా ఆద్యంతం నవ్వులు పూయిస్తోంది. 'లడ్డు గాడి పెళ్లి'తో ప్రారంభమైన ఈ ట్రైలర్‌లో మన హీరోలు చేసిన ఫన్ మామూలుగా లేదు. ట్రైలర్ చూసిన అభిమానులు 'మ్యాడ్' కంటే ఈ సినిమానే పెద్ద బ్లాక్‌బస్టర్ అవుతుందని కామెంట్ చేస్తున్నారు. ఇక కల్యాణ్ శంకర్ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ నిర్మిస్తున్నారు. మార్చి 28వ తేదీన సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.

## అది కూడా తెలుసుకోకుండా ట్రోల్ చేస్తున్నారు: విష్ణు



మంచు విష్ణు హీరోగా తెరకెక్కుతున్న మైథలాజిక్, ఫాంటసీ చిత్రం 'కన్నప్ప'. ఈ సినిమా ప్రమోషన్స్‌లో విష్ణు ప్రస్తుతం బిజీగా ఉన్నారు. ఈ సినిమా నుంచి విడుదలైన పోస్టర్లు, టీజర్, పాటలకు ఎంత మంచి స్పందన వచ్చిందో కొంత విమర్శలు కూడా వచ్చాయి. ముఖ్యంగా ఈ సినిమాలో చూపించిన లింగం ఆకారంపై పలువురు విమర్శలు చేశారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మంచు విష్ణు ఈ విషయంపై స్పందించారు.ప్రపంచంలో వాయు లింగం ఉన్న ఏకైక క్షేత్రం శ్రీకాళహస్తి అని.. అసలు శ్రీకాళహస్తి అనే పేరు ఎలా వచ్చిందో కూడా తెలుసుకోకుండా కొందరు విమర్శలు చేస్తున్నారని విష్ణు మండిపడ్డారు. గతంలో వచ్చిన సినిమాల్లో లింగాన్ని తమకు నచ్చిన విధంగా చూపించారని.. కానీ, తన సినిమాలో చూపించిన లింగాకారమే దేవాలయంలో ఉంటుందని పేర్కొన్నారు. ఒక ఆర్టిస్టు కొన్ని రోజుల పాటు శ్రమించి అక్కడి పూజారులతో మాట్లాడి లింగాన్ని డిజైన్ చేశారని.. దాని ఆధారంగానే మేము లింగాన్ని చూపించామని విష్ణు వెల్లడించారు.

# 'ఆర్‌సీ 16' నుంచి అదిరిపోయే బర్త్‌డే ట్రీట్!

### నేడు చరణ్ పుట్టినరోజు సందర్భంగా ఫస్ట్‌లుక్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, దర్శకుడు బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న 'ఆర్‌సీ 16' నుంచి అదిరిపోయే అప్‌డేట్ వచ్చింది. నేడు చరణ్ పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమా ఫస్ట్‌లుక్ ను ఉదయం 9.09 గంటలకు విడుదల చేయనున్నట్లు మేకర్స్ సోషల్ మీడియా ద్వారా ప్రకటించారు. ఈ మేరకు చెర్రీ "యుద్ధంలో నిర్భయుడు.. మనస్సులో కనికరం లేనివాడు.నేడు ఉదయం 9.09 గంటలకు కలుద్దాం" అంటూ ట్వీట్ చేశారు. ఇక ఈ చిత్రంలో చరణ్ సరసన కథానాయికగా బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ నటిస్తున్న విషయం తెలిసిందే. అలాగే శివరాజ్ కుమార్, బాలీవుడ్ నటుడు దివ్యేందు, జగపతి బాబు తదితరులు ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ మూవీకి ఆస్కార్ అవార్డు గ్రహీత ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండగా, రత్నవేలు సినిమాటోగ్రాఫర్ గా పని చేస్తున్నారు. మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్ పై వెంకట సతీశ్ కిలారు ఈ సినిమాను నిర్మిస్తున్నారు.




# జపాన్ అభిమానుల ప్రేమకు తారక్ ఫిదా..



జూనియర్ ఎన్‌టీఆర్‌కు జపాన్‌లో మంచి క్రేజ్ ఉన్న విషయం తెలిసిందే. అక్కడ విడుదలైన తారక్ గత చిత్రాలు 'బాద్‌షా', 'ఆర్‌ఆర్‌ఆర్' మంచి వసూళ్లు సాధించాయి. ఈ నేపథ్యంలోనే 'దేవర' సినిమాను మేకర్స్ జపాన్‌లో ఈ నెల 28న గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నారు.

ఈ సందర్భంగా జపాన్ వెళ్లిన ఎన్‌టీఆర్, దర్శకుడు కొరటాల శివ.. జపాన్ అభిమానులను కలవడంతో పాటు అక్కడి స్థానిక మీడియాలలో 'దేవర' ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఈ క్రమంలో జపాన్ అభిమానుల ప్రేమకు ఫిదా అయిన తారక్ తాజాగా వారితో ఉన్న ఒక వీడియోను తన 'ఎక్స్' (ట్విట్టర్) ఖాతా ద్వారా పంచుకున్నారు. "మీ ప్రేమతో నా మనసు నిండిపోయింది. జపనీస్ ప్రేక్షకులు మార్చి 28 నుంచి సినిమా హాళ్లలో 'దేవర'ని అనుభవించడానికి నేను వేచి ఉండలేను" అంటూ రాసుకోచ్చారు. ఇక దేవర పార్టు 1 గతేడాది సెప్టెంబర్ 27న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలై హిట్ టాక్ సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. అలాగే దాదాపు రూ.500 కోట్లకు పైగా కలెక్షన్స్ కూడా రాబట్టింది.

# జిల్లా స్థూల ఉత్పత్తిని పెంచేలా చర్యలు తీసుకుంటున్నాం

**దేశీయ ఉత్పత్తుల పెంపకానికి పెద్ద ఎత్తున చర్యలు**

**జిల్లాను పెట్టుబడికి అనుకూలమైన జిల్లాగా తీర్చిదిద్దుతాం**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల ప్రతినిధి, మార్చి, 26, రిపబ్లిక్ న్యూస్ :-** నంద్యాల జిల్లాలలో 15 శాతం ప్లస్ గ్రోత్ రేట్ సాధించే దిశగా జిల్లా ప్రగతి ప్రణాళికలను రూపొందించడంతోపాటు స్థూల ఉత్పత్తిని పెంచేలా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి రాష్ట్ర ముఖ్యమంత్రికి నివేదించారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరుగుచున్న మూడవ జిల్లా కలెక్టర్ల సమావేశం 2 వ రోజు నంద్యాల జిల్లా 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన జిల్లా ప్రగతి ప్రణాళికలను 15 శాతం ప్లస్ గ్రోత్ రేట్ సాధించే విధంగా తయారు చేశామని రాష్ట్ర ముఖ్యమంత్రికి వివరించారు. జిల్లా వ్యవసాయ అనుబంధ రంగాలతో పాటు పర్యాటకం వల్ల 43 శాతం, సర్వీసు విభాగం ద్వారా 39 శాతం, పరిశ్రమల వల్ల 18 శాతం మొత్తంగా వంద శాతం జీవీఆర్ జిల్లా అభివృద్ధికి సహకరిస్తున్నాయన్నారు. జిల్లాను 46వేల 555 కోట్ల జివిఎకు (గ్రాస్ వాల్యూ అడెడ్)ను 15.45 శాతంతో పెంచేలా ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందన్నారు. వ్యవసాయ అనుబంధ శాఖలకు సంబంధించి జిల్లాలో 65 శాతం బీడు భూములు ఉన్నాయని, వాటిలో సుమారు 40 వేల ఎకరాల్లో భూసాంద్రతను బట్టి సోయా, బజ్రా, బ్లాక్ గ్రాం తదితర వాటిని పెంచడానికి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రాల సహకారంతో పాటు స్పెషల్ సిఎస్ఆర్, వ్యవసాయ యూనివర్సిటీ సహకారం కూడా తీసుకుంటామని ముఖ్యమంత్రికి వివరించారు. జిల్లాలో దేశీ రకాల ఉత్పత్తులను పెంచడానికి పెద్ద ఎత్తున చర్యలు తీసుకోవడంతో పాటు ప్రకృతి వ్యవసాయంపై రైతులు మక్కువ చూపేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలిపారు.డ్రోన్ టెక్నాలజీపై శిక్షణ నిచ్చి ఇప్పటి వరకు 40 డ్రోన్స్ వినియోగంలోకి తెచ్చామన్నారు. 48 వేల హెక్టర్లలో ఉద్యాన పంటలు సాగవుతున్నాయని భవిష్యత్తులో మరో 10వేల ఎకరాలు అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉందన్నారు. 7 వేల హెక్టార్లలో డ్రిప్, మైక్రో ఇరిగేషన్ ద్వారా ప్రమోట్ చేస్తే పంట ఉత్పత్తులు 25 నుండి 30 శాతం పెరిగే అవకాశం ఉంటుందన్నారు. పండ్ల తోటల పెంకంలో భాగంగా ఎకరాకు 26 వేల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని బంచ్ ప్రొడక్షన్ చేయడం ద్వారా ఎకరాకు 40వేల మెట్రిక్ టన్నుల దిగుబడి వచ్చే అవకాశం ఉంటుందన్నారు. జిల్లాలో ఉత్పత్తి అయ్యే వాటికి వాల్యూ బ్రాండింగ్ చేర్చడం ద్వారా మొత్తంగా వెయ్యి కోట్ల జిడిపికి పెంచడానికి మండల, జిల్లా స్థాయి ప్రణాళికలు తయారు చేయడం జరిగిందన్నారు. లైవ్ స్టాక్ మేనేజ్మెంట్ కు సంబంధించి జిల్లాలో మిల్క్, మీట్ ఎక్కువగా ఉపయోగిస్తారని అందులో 5లక్షల మేకలు, పొట్టేలు ఉన్నాయని, అదే విధంగా 11 లక్షల లీటర్ల వరకు పాల ఉత్పత్తి జరుగుతుందని... అదనంగా మరో 6 లక్షల లీటర్ల పాల ఉత్పత్తికి చర్యలు తీసుకుంటామన్నారు. రోళ్లపాడు, నల్లమల అటవీ ప్రాంతాలలో రిసార్ట్స్ నిర్వహించి అధిక శాతం గిరిజనులకు ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో ఉన్న 5 రిజర్వాయర్లు, 124 ఎంఐ ట్యాంకుల్లో చేపలను ఉత్పత్తి చేసి జిల్లాకు వినియోగించిన తరువాత మిగిలిన ఉత్పత్తులను వివిధ నగరాలకు రవాణా చేసే అవకాశం ఉంటుందన్నారు. జిల్లాలో 500 ఎంఎస్ఎంఈల యూనిట్లకు, పిఎం కుసుమ్ కింద విద్యుత్ ఉప కేంద్రాలకు 190 ఎకరాలు, కంప్రెసెడ్ బయో గ్యాస్ ప్లాంట్లకు స్థలాలు కేటాయించేందుకు ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. శ్రీశైలం, సంగమేశ్వరం, నంద్యాల జిల్లాలో ఎక్కువ శాతం శైవ క్షేత్రాలు ఉన్న నేపథ్యంలో వచ్చే భక్తుల కోసం బడ్జెట్ హోటళ్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఉన్న లైమ్ స్టోన్స్ క్వారీల పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. కుందూ నది వంతెన, జోలదరాశి ప్రాజెక్టు నిర్మాణానికి భూ సేకరణ నష్టరిహారం తదితరై ఏర్పాట్లకు చర్యలు తీసుకోవాల్సి ఉందని కలెక్టర్ వివరించారు.

అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో హార్టికల్చర్, లైవ్ స్టాక్ అభివృద్ధికి వున్న విస్తృత అవకాశాలన్ని సద్వినియోగం చేసుకుంటూ తలసరి ఆదాయాన్ని పెంచాలన్నారు. ఉద్యానవన పంటల సాగు విషయంలో దేశంలోనే మొదటి స్థానంలో మన రాష్ట్రం ఉందన్నారు. ప్రత్యేకించి జోన్ 5 లోని అనంతపురం, నంద్యాల, శ్రీ సత్య సాయి, కర్నూలు మరియు వైఎస్ఆర్ కడప తదితర ఐదు జిల్లాల్లో ఉద్యాన పంటలను విస్తృత స్థాయిలో సాగు చేయడం జరుగుతోందన్నారు. ఈ పంటల సాగు విషయంలో ప్రి హార్వెస్టింగ్ , హార్వెస్టింగ్, పోస్ట్ హార్వెస్టింగ్ లో ఉత్తమ విధానాలను అమల్లోకి తెచ్చే అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఉద్యానవన ఉత్పత్తులకు తగిన ధరలు వచ్చేంతవరకు రైతులు నిలువ చేసుకునే విధంగా కోల్డ్ చైన్ లింకేజీ సౌకర్యాలను పెంచడమే కాకుండా మార్కెటింగ్ సౌకర్యాలను విస్తృత పరచాలని సియం దిశానిర్దేశం చేశారు. జోన్ లోని ఐదు జిల్లాల్లో పారిశ్రామిక అభివృద్ధికి కూడా ఎక్కువ అవకాశాలు ఉన్నాయని, ఈ అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 20 లక్షల మంది వర్క్ ఫ్రం హెూం విధానం ద్వారా పనిచేసే విధంగా అవకాశం కల్పించేందుకై ప్రతి గృహానికి బ్రాడ్ బ్యాండ్ నెట్వర్క్ సౌకర్యాన్ని కల్పించాలన్నారు. టెంపుల్ టూరిజనికి విస్తృత స్థాయిలో అవకాశాలు వున్నాయని టెంపుల్ టూరిజం అభివృద్ధిపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని సియం తెలిపారు. ఋతుపవనాలు వచ్చే లోపే ఉపాధి హామీ నిధులను ఉపయోగించుకొని పెద్ద ఎత్తున వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్లను నిర్మించడం ద్వారా భూగర్భ జలాల మట్టాలను పెంచే విధంగా జిల్లా కలెక్టర్లు అందరూ ప్రతిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. ఋతుపవనాలు తదుపరి చెరువులు, రిజర్వాయర్ల లోని భూ ఉపరితల జల మట్టాలు తగిన స్థాయిలో నిలువ ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా కెనాల్సు ద్వారా ప్రవహించే జలాలను కూడా పరిరక్షించే విధంగా స్ట్రక్చర్ల నిర్మించాలన్నారు. నంద్యాల కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి డిఆర్ఓ రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలలో 36 మంది నిందితులకు రూ.56,500 జరిమాన

**ప్రజలు ట్రాఫిక్ నిబంధనలను తప్పకుండా పాటించాలి**

**అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు**

**నంద్యాల క్రైం, మార్చి 26, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ మంద. జావలి సూచనలతో నంద్యాల పట్టణ కేంద్రంలో డ్రంక్ అండ్ డ్రైవ్ పై ట్రాఫిక్ పోలీసు అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి నిబంధనలు ఉల్లంఘించి మద్యం సేవించి వాహనాలు నడిపిన 36 మందిని కనుగుని వారిపై మోటారు వాహన చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం కోర్టు నందు హాజరుపరచగా నంద్యాల జె.ఎఫ్.సీ.ఎం కోర్టు మెజిస్ట్రేట్ వారు వారందరికి కలిపి 56,500/- రూపాయలు జరిమానా విదించడం జరిగింది.

# ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

**రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలు పాటించండి సురక్షితంగా గమ్యం చేరండి**





**నంద్యాల క్రైం, మార్చి 26, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా వ్యాప్తంగా పోలీసులు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలలోని స్కూలు, కళాశాలలో ముఖ్యమైన కూడళ్లలో విద్యార్థిని విద్యార్థులకు, ప్రజలకు, వాహన డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాల నివారణ గురించి రోడ్డు భద్రత నిబంధనలు, ట్రాఫిక్ రూల్స్ పై వివిధ మార్గాల ద్వారా ప్రజలకు సులువుగా అర్థమయ్యే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. కానీ కొంతమంది అత్యుత్సాహంతో ,అజాగ్రత్తగా, మితిమీరిన వేగంతో వాహనాలు నడపడం వలన ప్రమాదాలకు కారణమై తీవ్రమైన గాయాల పాలవడమే కాకుండా ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రస్తుతం జరిగే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా మానవ తప్పిదం వల్లనే ప్రమాదాలు జరుగుతున్నాయి కావున వాటిని నివారించేందుకు నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు, నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ మంద.జావళి సూచనలతో నంద్యాల ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో నంద్యాల పబ్లిక్ స్కూల్, రామకృష్ణ డిగ్రీ కళాశాల విద్యార్థినీ విద్యార్థులతో నంద్యాల పట్టణ కేంద్రంలోని శ్రీనివాస సెంటర్ వద్ద రోడ్డు భద్రత మరియు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు శ్రీనివాస సెంటర్ వద్ద ట్రాఫిక్ నిబంధనల గురించి వ్రాసిన ప్లక్ కార్డులను చేత పట్టుకొని ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం పోలీస్ అధికారులు శ్రీనివాస సెంటర్ వద్ద విద్యార్థులకు ట్రాఫిక్ సిగ్నల్ పై అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం శ్రీనివాస సెంటర్ వద్ద విద్యార్థులు ఫ్లక్ కార్డులు చేత పట్టుకొని ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, మైనర్ డ్రైవింగ్ చేయరాదని, ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదన్నారు. మితిమీరిన వేగంతో వాహనాలు నడపరాదని వాహనాల పరిమితికి మించి వాటిలో ప్రయాణం చేయరాదని వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షితంగా గమ్యం చేరాలని స్లొగన్స్ చెబుతూ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులతో పాటు ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్లు వారి సిబ్బంది పాల్గొన్నారు.

# ఈ నెల 28వ తేదీన 'మీ సమస్య - మా పరిష్కారం' కార్యక్రమం

**-ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు కొత్త కార్యక్రమం చేపట్టిన రాష్ట్ర మంత్రి టీజీ భరత్**




**కర్నూలు ప్రతినిధి మార్చి 26 (రిపబ్లిక్ న్యూస్)**

కర్నూలు నియోజకవర్గ ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈనెల 28వ తేదీన 'మీ సమస్య - మా పరిష్కారం' అనే కార్యక్రమాన్ని మంత్రి టీజీ భరత్ ప్రారంభించనున్నారు. కర్నూలు నియోజకవర్గానికి చెందిన ప్రజలందరూ 'మీ సమస్య - మా పరిష్కారం' కార్యక్రమానికి వచ్చి సమస్యలు తెలియజేయవచ్చని మంత్రి టీజీ భరత్ కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. మంత్రి కార్యాలయంలోని శ్రీ ఆర్య ఫంక్షన్ హాల్ లో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా తో పాటు అన్ని శాఖల అధికారులు పాల్గొంటారని తెలిపారు. కావున కర్నూలు నియోజకవర్గ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కార్యాలయం ప్రకటనలో తెలిపారు.

# కర్నూలు జిల్లా ఫ్యాప్టో చైర్మన్ గా ఆప్టా సేవలాల్ నాయక్

**కర్నూలు ప్రతినిధి మార్చి 26 (రిపబ్లిక్ న్యూస్)**



సేవాలాల్ నాయక్ ను ఫెప్టో కర్నూలు జిల్లా చైర్మన్



జి భాస్కర్ కర్నూలు జిల్లా FAPTO సెక్రెటరీ జనరల్

కర్నూలు, ఫ్యాప్టొ రాష్ట కార్యవర్గ ఆదేశాల ప్రకారం 2025 -27 కు గాను కర్నూలు జిల్లా FAPTO కార్యవర్గ ఎన్నిక కర్నూలు జిల్లా ఎస్ టీ యు భవన్ యందు 26.03.2025 వ సాయంత్రం 5 గంటలకు జరిగింది.ఈ కార్యక్రమం నకు రాష్ట్ర పరిశీలకుడు గా రాష్ట్ర ప్యాప్తో కో ఛైర్మన్ మరియు కర్నూలు జిల్లా ఫాప్తో ఇంచార్జి కాకి ప్రకాష్ రావు హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమం యందు 13 సభ్య సంఘాల జిల్లా అధ్యక్షుడు మరియు ప్రధాన కార్యదర్శి హాజరు కావడం జరిగింది.ఎ పి ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్( ఆప్టా) జిల్లా ప్రధాన కార్యదర్శి సేవాలాల్ నాయక్ ను ఫెప్టో కర్నూలు జిల్లా ఛైర్మన్ గా , సెక్రెటరీ జనరల్ గా జి భాస్కర్ (బి టి ఎ),కో ఛైర్మన్ లు గా వై నారాయణ (HMA),వి జి వెంకట రాముడు (డి టి ఎఫ్), ఎస్ గులాబ్ భాష (రూట), రాజేష్ (ఎస్ సి/ఎస్ టి యూనియన్) డిప్యూటీ సెక్రటరీ జనరల్ గా యు రవికుమార్ (యు టి ఎఫ్), టి కె జనార్ధన్ (ఎస్ టి యు), ఎస్ ఇస్మాయిల్ (ఎ పి టి ఎఫ్ 1938), కోశాధికారి గా ఎన్ రంగన్న (ఎ పి టి ఎఫ్ 257) నుండి ఎన్నిక కావటం జరిగింది.ఈ ఎన్నిక కార్యక్రమము లో నవీన్ పాటిల్ (యు టి ఎఫ్), ఎస్ గోకారి (ఎస్ టి యు),మరియనందం(ఎ పి టి ఎఫ్ 1938), తిమ్మప్ప (డి టి ఎఫ్) మధుసుధన్ రెడ్డి (ఆప్టా) మొదలైన జిల్లా నాయకులు పాల్గొనటం జరిగింది.

# నంద్యాల ఐ.ఎం.ఏ ఆధ్వర్యంలో వైద్య సదస్సు

## వక్తలుగా హైదరాబాద్ అమోర్ హాస్పిటల్ వైద్యులు

**ఆధునిక చికిత్సా విధానాలతోఎముకల క్యాన్సర్ కు మెరుగైన ఫలితాలు: ప్రముఖ ఎముకలు, కీళ్ల క్యాన్సర్ శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్. కిషోర్ రెడ్డి**




వైద్య సదస్సులో ప్రసంగిస్తున్న అమోర్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, ఎముకలు, కీళ్ల క్యాన్సర్ శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ కిషోర్ రెడ్డి.

నంద్యాల మార్చి 26 (రిపబ్లిక్ న్యూస్) : భారతీయ వైద్య సంఘం నంద్యాల శాఖ ఆధ్వర్యంలో, హైదరాబాద్ కూకట్ పల్లి అమోర్ హాస్పిటల్ సహకారంతో మధుమణి ఆసుపత్రి సమావేశ భవనంలో నంద్యాల ప్రాంత వైద్యులకు నిరంతర వైద్య విద్యా సదస్సు నిర్వహించారు.

నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు అధ్యక్షతన, కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్ నిర్వహణలో జరిగిన ఈ సదస్సులో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని సదస్సు ప్రారంభించారు.

సదస్సులో అమోర్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్,సీనియర్ ఎముకలు,కీళ్ల క్యాన్సర్ శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ కిషోర్ రెడ్డి "ఎముకలు, కీళ్ల చికిత్సలలో ఆధునిక పరిణామాలు"అన్న అంశంపై ప్రసంగిస్తూ ఆధునిక పరికరాల సహకారంతో నెలల పిల్లల నుండి వృద్ధాప్యంలో ఉన్న వారి వరకు ఎముకలకు వచ్చే కాన్సర్ లకు నూతన శస్త్ర చికిత్స విధానాల ద్వారా మెరుగైన, నిర్దిష్ట ఫలితాలు సాధించడానికి అవకాశం ఏర్పడిందన్నారు. అవయవాలకు ప్రమాదాలలో వికలత్వం వస్తే మామూలు స్థాయికి తీసుకువచ్చే పునర్నిర్మాణ శస్త్ర చికిత్సలు గొప్ప వరంగా మారాయి అన్నారు. అమోర్ హాస్పిటల్ పరిపాలనాధికారి, ఎముకలు, కీళ్ళ నిపుణులు డాక్టర్ బుద్దా శ్రీకాంత్ రెడ్డి సదస్సులో మాట్లాడుతూ అమోర్ హాస్పిటల్ లో ఎముకలు కీళ్ల అత్యాధునిక శస్త్ర చికిత్సల విభాగంతో పాటు వివిధ స్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ విభాగాలలో ప్రజలకు ఆధునిక చికిత్సలు అందుబాటులోకి తీసుకువచ్చామని వివరించారు. తమ ఆసుపత్రి సేవా దృక్పథంతో రోగులకు సహకరి స్తుందన్నారు. వక్తలను ఐఎంఏ నంద్యాల జ్ఞాపికలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, ఐఎంఏ నంద్యాల అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ పనిల్ కుమార్, ఐఎంఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ విజయభాస్కర రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ కాతా మధుసూదన్ రెడ్డి, డాక్టర్ అనిల్ కుమార్, నంద్యాల ఐఎంఏ మాజీ అధ్యక్షులు డాక్టర్ సహదేవుడు, డాక్టర్ వసుధ రాణి, అమోర్ హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ సీతారామమూర్తి,అధిక సంఖ్యలో నంద్యాల ప్రాంత వైద్యులు పాల్గొన్నారు.

# శ్రీశైలంలో ఉగాది మహోత్సవాలు

శ్రీశైలం, మార్చి 26 (రిపబ్లిక్ న్యూస్) ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రం, అష్టాదశ శక్తి పీఠమైన శ్రీశైల మహాక్షేత్రంలో ఉగాది మహోత్సవాలు గురువారం నుంచి ఘనంగా ప్రారంభం కానున్నాయి. ఐదు రోజులపాటు నిర్వహించే ఈ ఉగాది మహోత్సవాలు ఈ నెల 31న ముగియనున్నాయి. ఉత్సవాల సందర్భంగా జ్యోతిర్లింగ స్వరూపుడైన మల్లికార్జునస్వామికి విశేష అర్చనలు, మహాశక్తి స్వరూపిణి భ్రమరాంబాదేవికి ప్రత్యేక పూజలు, స్వామివారికి వివిధ వాహన సేవలు నిర్వహిస్తారు. 29న ప్రభోత్సవం, వీరాచార విన్యాసాలు, 30వ తేదీ ఉగాది పర్వదినాన పంచాంగ శ్రవణం, రథోత్సవం నిర్వహిస్తారు. గురువారం ఉదయం స్వామివారి యాగశాల ప్రవేశంతో ఉత్సవాలు ప్రారంభమవుతాయి. ఉత్సవాల్లో శివసంకల్పం, గణపతిపూజ, కంకణపూజ, చండీశ్వరపూజ, తదితర పూజలు నిర్వహిస్తారు. రాత్రి 8 గంటలకు స్వామిఅమ్మవార్లకు కల్యాణోత్సవం, ఏకాంతసేవ కార్యక్రమాలు జరుగుతాయి.

ఉగాది మహోత్సవాలను పురస్కరించుకుని శ్రీగిరి క్షేత్రం కన్నడిగులతో కిక్కిరిసింది. తమ ఆడపడుచైన భ్రమరాంబ అమ్మవారికి చీరసారెను సమర్పించేందుకు లక్షలాది మంది కన్నడ పాదయాత్రికులతో పాటు వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు తరలిరావడంతో బుధవారం శ్రీశైల క్షేత్రవీధులన్ని రద్దీగా దర్శనమిచ్చాయి. ప్రత్యేకించి క్యూలైన్లలో కన్నడ భక్తులు బారులుతీరారు. ఉత్సవాలో భక్తుల తాకిడి దృష్ట్యా నేటి నుంచి గర్భాలయంలో అర్జితసేవలు, స్పర్శ దర్శనాలను నిలిపివేసి అలంకరణ దర్శనంమాత్రమే కల్పిస్తున్నారు. దీంతో వచ్చే భక్తులు మూడు క్యూలైన్ల ద్వారా అలంకారణ దర్శనమే చేసుకోవడం వల్ల దర్శనాలు వేగంగా కొనసాగుతాయని దేవస్థానం అధికారులు తెలిపారు. క్యూలైన్లలో వేచివున్న భక్తులకు దేవస్థానం సిబ్బంది, శివసేవకులు నిరంతరం తాగునీరు, అల్పాహారాన్ని పంపిణీ చేస్తున్నారు. అంతేకాకుండా లడ్డూ కౌంటర్ల వద్ద ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అడిగినన్ని లడ్డూలు ఇచ్చేలా ఏర్పాట్లు చేశారు. దేవస్థానం, వైద్యఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వివిధ చోట్ల వైద్య శిబిరాలను అందుబాటులో ఉంచారు. ఉత్సవాలను విజయవంతం చేసేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఈఓ ఎం.శ్రీనివాసరావు ఆదేశించారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com